VISALAANDHRA, VIJAYAWADA Phone 6376

ఉదయం

Regd No. H. 203

# విశాలాంధ్ర

సంపుటి 16, సంచిక 134] విజయవాడ 6—8—1966 శనివారం [6 పేజీలు 10పై.

విశాలాంధ్ర
చందా విధరాలు

| | ఏజెంటుద్వారా | పోస్టుద్వారా |
|---|---|---|
| సంవత్సరం | రు. 38 00 | రు. 45 00 |
| ఆరు మాసాలు | 19 00 | 22 50 |
| మూడు మాసాలు | 9 75 | 11 25 |
| ఒక మాసం | 3 25 | 3 75 |

## ఇండో-అమెరికా ఫౌండేషన్‌కు స్వస్తి జరగలేదా?

న్యూఢిల్లీ, ఆగస్టు 5

ఇండో - అమెరికా ఫౌండేషన్ షరతులు ఇంకా పూర్తిచేయవలసివుందనీ, అయినా, యీ బోర్డులో భారతీయులే మెజారిటిగా వుండగలరని, లోక్‌సభలో విద్యామంత్రి చాగ్లా నేడు చెప్పారు.

# ఒక బడా పెట్టుబడిదారుతో శ్రీ సుబ్రహ్మణ్యం లాలూచీ

## 'బ్లాక్ లిస్టు'లో చేరిన అమీన్ చంద్ ప్యారీలాల్ కంపెనీలకులోపాయికారిసాయం

### ఉక్కుశాఖను నిర్వహిస్తున్న నాటి సంఘటనపై పబ్లిక్ అకౌంట్స్ కమిటీ నివేదిక

న్యూఢిల్లీ, ఆగస్టు 5

ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం 1963 లో ఉక్కుమంత్రిగా వుండగా తన అధికార పదవిని దుర్వినియోగం చేసి ఒక బడా వ్యాపారికి లోపాయికారిగా చేసిన సహాయాన్ని పబ్లిక్ అకౌంట్స్ కమిటీ విచారణలో బయటపడింది.

1963 లో అమీన్‌చంద్ ప్యారీలాల్ గ్రూపుకు చెందిన కంపెనీలు దిగుమతి చేసుకొన్న 700 టన్నుల ఉక్కు సామానును అవి అక్రమంగా అమ్ముకొన్న సందర్భంలో శ్రీ సుబ్రహ్మణ్యం ఆ కంపెనీలపట్ల ఉదారభావం వెలిబుచ్చారనీ, అంతకు ముందు ఆయన్ను ఆ కంపెనీల ప్రతినిధి కలుసుకొని మాట్లాడటానికీ, మంత్రి చర్యకూ సంబంధం ఉన్నట్లు తోస్తున్నదనీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ నేడు లోక్ సభకు అందించిన నివేదికలో చెప్పింది.

ఈ సమస్యను కమిటీ రెండవసారి సమీక్షించిన పిదప అది ఈ అభిప్రాయానికి వచ్చింది.

ఈ కంపెనీలను "బ్లాక్‌లిస్టు"లో చేరుస్తూ అంతకు ముందు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వును శ్రీ సుబ్రహ్మణ్యం రద్దుచేయ చేయడానికిగల కారణాలు, ఎంత లోతుగా పరిశీలన జరిపినా, బయట పడలేదని కమిటీ చెప్పింది. కమిటీ నివేదికలో ఇంకా ఇలా వుంది:

"మంత్రి జారీచేసిన కొత్త ఉత్తర్వు అర్థమేమిటంటే, ఈ కంపెనీలు సాగించిన అక్రమ బేర సారాల విషయంలో ప్రభుత్వం ఏలాంటి చర్యలు తీసుకోలేదు.

అంతకుముందు జారీ అయిన ఉత్తర్వును బట్టి ఈ కంపెనీలతో ప్రభుత్వం ఏలాంటి వ్యాపార సంబంధాలు పెట్టుకోకూడదు.

ఈ కంపెనీలో రీ-రోలింగ్ మిల్లులు ఒక నౌకా కంపెనీ వున్నాయి.

ఈ కంపెనీల ప్రతినిధి శ్రీ సుబ్రహ్మణ్యంను కలుసుకొన్న తరువాత మంత్రి జారీ చేసిన మొదటి ఉత్తర్వులో రీ-రోలింగ్ మిల్లుల్ని, రెండవ ఉత్తర్వులో నౌకా కంపెనీని "బ్లాక్‌లిస్టు" నుండి తొలగించారు.

## మంత్రుల అవినీతి జోలికి పోవద్దని నేర పరిశోధన సంస్థపై ఆంక్షలు?

న్యూఢిల్లీ, ఆగస్టు 5

గత మూడు మాసాలలో అధికారులకు సంబంధించిన 1292 అవినీతి ఆరోపణలపై కేంద్ర నేర పరిశోధన సంస్థం దర్యాప్తు జరిపిందని, 446 కేసుల విషయంలో దర్యాప్తు పూర్తయిందనీ, మిగతా 846 కేసులలో దర్యాప్తు కొనసాగుతూనే వున్నదనీ ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ కైలాస్‌నాథ్ హతీ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

అవినీతి కేసులలో ప్రముఖులకు, మంత్రులకు లాలూచీ ఉన్న సందర్భంలో న్యాయాస్థానాల్లో దర్యాప్తు జరుపరాదని కేంద్ర నేరపరిశోధక సంస్థకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయలేదని శ్రీ హతీ లోక్‌సభ్యుడొకరు సమాధానమిస్తూచెప్పాడు

మంత్రులకు, ప్రముఖులకు సంబంధించిన ఎన్ని కేసులను ఈ నేరపరిశోధక సంస్థ దర్యాప్తు జరుపుతున్నదని శ్రీ రాజ్ నారాయణ్ ప్రశ్నించగా, ఈ విషయంపై ప్రత్యేకంగా ప్రశ్న వేయవలసిందిగా సభ్యుని మంత్రికోరాడు.

అధికారుల అవినీతికి సంబంధించి ఆరోపణలపై నేర పరిశోధనసంస్థ దర్యాప్తు జరిపినప్పుడు, అయా అధికారులు నిర్దోషులని తేలిన సందర్భాలలో, వారి పదవులకుడికి దెబ్బతగలకుండా ఆ విషయాన్ని ప్రభుత్వం వెల్లడించాలని కొందరు సభ్యులు చేసిన సూచనను మంత్రి అంగీకరించారు.

తక్కువస్థాయికి చెందిన అధికారుల అవినీతికి సంబంధించిన ఆరోపణలపైననే ఈ పరిశోధన సంస్థ దర్యాప్తు సాగిస్తున్నదనీ, ఉన్నతోద్యోగుల జోలికిపోవడంలేదనీ కమ్యూనిస్టు సభ్యులు శ్రీ పి. కె. దేవరన్ విమర్శించారు. మంత్రి ఆవిమర్శను అంగీకరించలేదు. గజిటెడ్ తరగతికి చెందిన ఉద్యోగుల అవినీతికి సంబంధించి 11 కేసులలో నేరపరిశోధన సంస్థ దర్యాప్తు సాగిస్తున్నదని ప్రాతమిక విచారణ పూర్తయిందనీ దర్యాప్తు కొనసాగుతున్నదనీ ఆయన చెప్పారు.

"అండర్‌గ్రౌండ్ రైలుస్టేషన్‌కి ప్రవేశం బోర్డువం చెయ్యడం అంటే ఏమిటో అనుకున్నా - అయ్యబాబోయ్ ఇదా!"

## సోవియట్ నుండి 1305 ట్రాక్టర్లు

### మసూఖాయ్‌షా వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 5

సోవియట్ యూనియన్ నుండి 1305 ట్రాక్టర్లను దిగుమతి చేసుకోవడానికి సంబంధించిన వ్యవహారాలు పూర్తి అయ్యాయనీ నేడు లోక్‌సభలో వాణిజ్యమంత్రి శ్రీ మసూఖాయ్‌షా ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

మరి 700 ట్రాక్టర్లను అక్కడనుండే దిగుమతి చేసుకోవడానికి సంబంధించిన విషయాలపై సంప్రదింపులు జరుగుతున్నాయని ఆయన అన్నారు.

## రసాయనికి పరిశ్రమల వస్తువుల తయారీకర్మాగారం

రసాయనిక, ఎరువుల, పరిశ్రమలకు, పెట్రోలియం ఖర్చు కర్మాగారానికి కావలసిన సామాగ్రిని, బయటు చేయడానికి సంబంధించిన ప్యాకర్తని నిర్మించే విషయం పరిశీలనలో వుందని పరిశ్రమల మంత్రి శ్రీ సంజీవయ్య చెప్పారు.

ఇంజోస్లోవేకియా సహకారంతో, విశాఖపట్నంలో నిర్మించనున్న హెవీ ఫ్లిట్, వెసల్ ప్యాకర్తికి తోడు యీ ప్యాకర్తని నిర్మించాలని ప్రభుత్వం అనుకుంటున్నదని ఆయన అన్నారు.

## ఖాద్య తైలాలు

త్వరలోనే, ఖాద్యతైలాల సరఫరా పరిస్థితి మెరుగుపడగలదని భావిస్తున్నానని, వాణిజ్య మంత్రి శ్రీ మసూఖాయ్‌షా చెప్పారు. శ్రీ హెచ్. సి. మాథుర్ యింకా కొంతమంది అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, ఆయన

(మిగతా 6వ పేజీలో)

## కాంగ్రెసు ఓటమికి సువిశాల ఐక్యసంఘటన

### ప్రజాతంత్రశక్తుల కనీసకార్యక్రమం ప్రాతిపదికపై వామపక్షాలు, కాంగ్రెసులోని ప్రగతిశీలురు చేతులు కలపాలని కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు ఉద్బోధ

నిజామాబాద్, ఆగస్టు 4

రానున్న జనరల్ ఎన్నికలలో కాంగ్రెస్‌ను ఓడించేందుకువామపక్ష పార్టీలు, కాంగ్రెస్‌లోని అభ్యుదయ కాముకులు, కనీస ప్రజాతంత్ర కార్యక్రమంపై కలసి పనిచేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు నేడిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో చెప్పారు.

రూపాయి విలువ తగ్గింపు సమస్యపై ఇందిరాగాంధి ప్రభుత్వం రాజీనామా చేయాలని డిమాండుచేస్తూ కమ్యూనిస్టుపార్టీ సెప్టెంబరు 1న పార్లమెంటు ఎదుట గొప్ప ప్రదర్శన జరుపనున్నదని ఆయన చెప్పారు.

ఆహారధాన్య వ్యాపారాన్ని ప్రభుత్వం చేపట్టాలని, బ్యాంకులను, విదేశీ నూనె కంపెనీలను జాతీయం చేయాలని కమ్యూనిస్టు పార్టీ ప్రదర్శన సందర్భంగా డిమాండు చేయగలదని ఆయన అన్నారు.

రాజభరణాల చెల్లింపును ఆపివేయాలనీ గుత్త పెట్టుబడుల వ్యాప్తిని అరికట్టాలనీ, మంత్రుల సంఖ్యను తగ్గించడం ద్వారా ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించాలనీ, పన్నుల భారాన్ని తగ్గించాలనికూడా కమ్యూనిస్టుపార్టీ డిమాండ్ చేస్తున్నదని ఆయన వివరించారు.

భారత - పాక్-చైనాల మధ్యగల సమస్యలను శాంతియుతంగా పరిష్కరించేందుకు మార్గాలను కనుగొనాలని ఆయన అన్నారు.

చైనా - పాకిస్తాన్‌లతో భారత ప్రభుత్వం నిర్మాణాత్మక సంధి చేసుకోవాలనీ, అప్పుడు భారత పాక్ సమస్యలు, భారత-చైనా సమస్యలు పరిష్కరించి బడబానికి అవకాశమేర్పడుతుందనీ ఆయన అన్నారు.

## బైతాయింపు సమ్మెలో విరివిగా పాల్గొనండి

### కార్మికులకు శ్రీసత్యనారాయణరెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 5

ఆగస్టు 11 న రాజభవన్ వద్ద జరిగే బైతాయింపు ప్రదర్శనలోనూ, ఆరోజున సాయంత్రం వివిధ ప్రాంతాల నుండి బయలుదేరే ఊరేగింపులలోను కార్మికులు విరివిగాపాల్గొని ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానంపట్ల తమ తీవ్ర నిరసన తెలియచేయవలసిందిగా ఎ. పి. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ యన్. సత్యనారాయణరెడ్డి నేడు హైదరాబాదు పారిశ్రామిక ప్రాంత ట్రేడ్‌యూనియన్ కమిటీ సర్వసభ్య సమావేశంలో విజ్ఞప్తి చేశారు.

శ్రీ సత్యనారాయణరెడ్డి తన ప్రసంగంలో ఇలా అన్నారు:

"ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ కార్యవర్గం ఇటీవల తీసుకొన్న నిర్ణయాలు ప్రకారం, సెప్టెంబరునెలలో రాష్ట్రవ్యాప్త సమ్మెకు కార్మికులను సమీకరించడానికై అనుబంధ కార్మిక సంఘాలు ఆయా ప్రాంతాల వారీగానూ, జిల్లాల వారీగానూ సభలు, సమావేశాలు జరుపుతాయి.

ఎ. ఐ. టి. యు. సి. అన్నిస్థాయిలలోను వివిధరాజకీయ పార్టీలు, ఇతర ట్రేడ్ యూనియన్ నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నది. ప్రజా కార్యాచరణ కమిటీ ప్రతిపాదించిన "ఆంధ్ర బంద్" ఉద్యమానికై సన్నాహాలు జరుపుతూ ఇందుకు వారి తోడ్పాటుకై కృషి చేస్తున్నది.

ఎ. ఐ. టి. యు. సి. కార్యవర్గ నిర్ణయాలను, రాష్ట్రీయ సంగ్రామ సమితి ఇటీవల ఢిల్లీలో సమావేశమై చేసిన నిర్ణయాలను వివరించడానికై ఎ. ఐ. టి. యు. సి. కార్యవర్గ సభ్యులు ఈ నెలలో వివిధ ట్రేడ్‌యూనియన్ల సర్వసభ్య సమావేశాలు జరుపుతున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడేందుకై రాష్ట్ర వ్యాప్త సదస్సు జరిపే విషయం కూడా ఆలోచనలో వుంది.

## లోక్ సభను మభ్య పెట్టడానికి శ్రీ నందా విఫల ప్రయత్నం

### కాశ్మీర్‌లోని ఒక పాఠ్య గ్రంథంపై సభ్యుల ప్రశ్నలకు నందా కుంటిసమాధానం

న్యూఢిల్లీ, ఆగస్టు 5

కాశ్మీరు, రాష్ట్రప్రభుత్వానికి చెందిన పాఠ్యపుస్తకంలో అభ్యంతరకరమైన భాగాలు విషయమై సభలో సరియైన సమాధానంచెప్పకుండా, సభను ప్రక్కత్రోవపట్టించడానికి ప్రయత్నించిన హోం మంత్రి నందాను శిక్షించాలని నేడు లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు.

హమారీ కహానీ అనే పాఠ్యపుస్తకంలో, కొన్ని అభ్యంతర కరమయిన భాగాలు వున్నందుకు, అనేకమంది సభ్యులు తీవ్ర నిరసన తెలిపారు. ఈ అభ్యంతర భాగాలను ఇంకా తొలగించనిమాట నిజమేనని, హోం మంత్రి శ్రీ నందా అంగీకరించారు. హోం మంత్రి నందా సభ్యుల ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పకుండా సభను ప్రక్కత్రోవను పట్టిస్తున్నారని సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

జమ్మూ-కాశ్మీర్ విద్యాశాఖలో, జాతివ్యతిరేక శక్తులు చొరబడి, యిలాంటి పాఠ్యపుస్తకాలను ప్రచురిస్తున్నాయని సభ్యులు విమర్శించారు.

ఈ జాతి వ్యతిరేక శక్తులను గట్టిగా శిక్షించాలని అన్నారు. ఈ కుట్రపై

(మిగతా 6వ పేజీలో)

## హనోయ్ సూటిప్రశ్న

న్యూఢిల్లీ, ఆగస్టు 5

వియత్నాంపై దాడి చేయడానికి కొన్నివేల మైళ్ల దూరం నుంచి పనిగట్టుకొచ్చిన అమెరికన్ సైనికులు తిరిగిపోవాలని కోరడానికి బదులు, శాంతి చర్చలను ప్రతిపాదించడంలో అర్థం ఏమిటనిఉత్తర వియత్నామ్ కాన్సులేట్ నిన్న ఇక్కడ జారీచేసిన ప్రకటనలో సూటిగాప్రశ్నించారు

అమెరికా తన దురాక్రమణ సేనల ఉనికి సంహారణను నిరాకరిస్తుండగా, శాంతి చర్చలంటూ ప్రతిపాదించడ మంటే, వియత్నామ్‌పై దాడికి సేనలను పంపే హక్కు అమెరికాకు వున్నదని పరోక్షంగా అంగీకరించడంలాదా అని కూడా ఆ ప్రకటనలో ప్రశ్నించారు.

ఉత్తర వియత్నామ్ కాన్సులేట్ ప్రకటనలో ఏ దేశం పేరు ఎత్తకుండానే, ప్రతిపాదించబడిన వియత్నామ్ శాంతి పథకాన్ని విమర్శించారు.

"శాంతి చర్చలు జరగాలనే పథకం అస్పష్టమైనదిగా వుంది. దానిని అమెరికా ప్రతిపాదించి వుండకపోవచ్చు. కాని, ఇది అమెరికా ఆచరిస్తున్న "శాంతి సంప్రతింపుల జగన్నాటకానికి" ఎంతమాత్రం తీసిపోదు.

"దక్షిణ వియత్నామ్ నుంచి అమెరికా తన సేనలను ఉపసంహరించి, తన సైనికస్థావరాలను ఎత్తివేసిన మరుక్షణం అక్కడ సంఘర్షణలు సమసి పోతాయి.

"ఇప్పుడు శాంతి సంప్రదింపులు ప్రారంభం కావాలనుకుంటే, ముందుగు సాగిపొమ్మని అమెరికన్ దురాక్రమణ దారుని ప్రోత్సహించినట్టే కాగలదు" అని ఆ ప్రకటనలో ఉత్తరవియత్నాం కాన్సులేట్ విమర్శించింది.

## మెదక్ జిల్లా కమ్యూనిస్టు నాయకులు రామారావు మల్లపాటుల్ హత్యాస్మరణం

# 10 వేల ప్రజానీకం అశ్రుతర్పణం

### జహీరాబాద్‌లో పూర్తిహర్తాళ్

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాద్, ఆగస్టు 4

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సభ్యులు, మెదక్‌జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గ సభ్యులు, ప్రముఖ కార్మిక నాయకులు శ్రీ రామారావుపంపాట్కర్ గుండెపోటుతో హఠాన్మరణం చెందారని తెల్పడానికి విచారిస్తున్నాం.

ఆయన మరణవార్త జహీరాబాద్ శ్రామిక ప్రజల హృదయాలను పిడుగుపాటులా కలచివేసింది.

10 వేలమంది కార్మికులు ప్రజలు శోక తప్త హృదయాలతో మహా పథంలో పాల్గొన్నారు.

కమ్యూనిస్టు నాయకుని మృతికి గాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ, బజాబాద్ శ్రామిక ప్రజల హృదయాలను పిడుగుపాటులా కలచివేసింది.

(మిగతా 6 వ పేజీలో)

## గుంటూరులో రిక్షాసమ్మె

గుంటూరు, ఆగస్టు 5

గతంలో రిక్షా యజమానులకు, డ్రైవర్లకు మధ్య కుదిరిన ఒప్పందానికి భిన్నంగా ఇప్పుడు రిక్షా యజమానులు రిక్షా అద్దెలు పెంచుతున్నందుకు నిరసనగా నేడిక్కడ పట్టణంలోని రిక్షా డ్రైవర్లంతా రిక్షా సమ్మెను జయప్రదంగా నిర్వహించి, యజమానుల వైఖరిని ఐక్యకంఠంతో ఖండించారు.

నేటి ఉదయం రిక్షాకార్మికులు గాంధీ పార్కునుండి ఊరేగింపుగా బయలుదేరి 'రిక్షాడ్రైవర్ల యూనియన్ వర్ధిల్లాలి' 'అగ్రిమెంటుకు వ్యతిరేకంగా రిక్షాఅద్దెలు పెంచరాదు' 'ధరల పెరుగుదలను అరికట్టాలి' 'పోలీసు జులుం నసించాలి' అనే కనీస కోర్కెల నినాదాలతో, పట్టణంలోని ముఖ్యమైన కార్మికవీధులన్నింటిలోనూ ఊరేగింపు జరిపి, సంగడిగుంటలో సమావేశమయ్యారు.

రిక్షాడ్రైవర్ల న్యాయమైన కోర్కెలను వివరిస్తూ, రిక్షా యజమానులు 10 వ తేదీ నుండి కుదుర్చుకున్న ఒప్పందానికి భిన్నంగా రు. 2-80 పైసలు రిక్షాఅద్దె ఇస్తేనే దండగను ఇస్తామంటూ, బెదిరింపులు సాగిస్తున్నారని రిక్షా కార్మికులు ఐక్యంగా ఈ అక్రమ వర్తకు వ్యతిరేకంగా పోరాటాన్ని సల్పాలని సభలో ప్రముఖ కార్మిక నాయకులు శ్రీ కె. మల్లయలింగం, రిక్షాడ్రైవర్ల యూనియన్ కార్యదర్శి శ్రీ కె. రామచంద్రరావు ఉద్బోధించారు.

కార్మికుల కోర్కెలను బలపరుస్తూ పట్టణ మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ వై. కోటేశ్వరరావు ప్రసంగించారు.

అనంతరం శ్రీయుతులు మల్లయలింగం రామచంద్రరావు, కోటేశ్వరరావు, చెన్నయ్య, నారయ్య, వెంకట్రావులతో ఐక్య కార్యాచరణ కమిటీని ఏర్పాటు చేశారు.

అనివార్యమైన పక్షంలో ఆగస్టు 15 నుండి నిరవధిక సమ్మె జరిపేందుకు సన్నద్ధంగా వుండాలని రిక్షా కార్మికులు నిర్ణయించుకున్నారు.

## అంబల్ పూజ వద్ద 92మంది వ్యవసాయ కార్మిక మహిళల అరెస్టు

అలెప్పీ, ఆగస్టు 4

అలెప్పీకి సమీపంలోని అంబల్ పూజలో 92 మంది వ్యవసాయ మహిళా కూలీలను నేడు పోలీసులు అరెస్టు చేశారు

ఎఐటియుసి నాయకత్వాన గల కర్షక తొజిలాలి యూనియన్ ఇచ్చిన పిలుపు మేరకు యీ వ్యవసాయ మహిళా కూలీలు, కూలీ రేటు పెంచవలసిందిగా డిమాండు చేస్తూ ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకున్నారు.

## కేరళలో ప్లానింగ్ సీట్లన్నింటికి ఐక్యసంఘటన పోటీ

### మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకుని ప్రకటన

కాలికట్, ఆగస్టు 5

రాష్ట్రంలోని పార్లమెంటు స్థానాలన్నింటికీ ప్రతిపక్ష ఐక్యసంఘటన పోటీచేస్తుందని కేరళ మార్క్సిస్టు కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి శ్రీ సి. హెచ్. కన్నన్ నేడిక్కడ పత్రికలవారికి చెప్పారు.

133 అసెంబ్లీ స్థానాలకు ఐక్యసంఘటన పోటీ పెడుతుందని అన్నారు.

రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీల సమావేశం త్వరలో జరుగుతుందని. కనీస కార్యక్రమాన్ని అందులో రూపొందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఢిల్లీలో జరిగిన వామపక్ష పార్టీల సమావేశానికి హాజరయి శ్రీ కన్నన్ తిరిగి కాలికట్ వచ్చారు.

యస్. యస్. పి. తో అప్పుడే తమ పార్టీ కనీస కార్యక్రమం విషయంలో అంగీకారానికి వచ్చిందన్న వార్తలను ఖండించారు. అన్నిపార్టీల ప్రతినిధులు హాజరయిన సమావేశంలోనే కనీస కార్యక్రమాన్ని రూపొందించడం సాధ్యంకాగలదని అన్నారు.

## బోనస్ చట్టంపై సుప్రీం కోర్టు తీర్పు

### కనీస బోనస్ చెల్లింపు న్యాయ విహితమే; అయితే కొన్ని ముఖ్య నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమని నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 5

బోనస్ చెల్లింపు చట్టం క్రింద కనీస బోనస్ చెల్లింపు విషయంతో కూడుకొన్నది కాదనిసుప్రీంకోర్టు నేడిక్కడ తీర్పుఇచ్చింది.

నష్టాలొచ్చిన సంవత్సరాల్లోకూడా కనీస బోనస్ చెల్లించాలనటం, బోనస్ చట్టానికి అనుగుణం కాదంటూ పారిశ్రామికులు యజమానులు కొందరు దావా వేశారు.

బోనస్ చట్టానికి, కనీస బోనస్ చెల్లింపుకు వైరుధ్యం లేదనే నిర్ణయాన్ని విభిన్న కారణాలను చూపుతూ వేర్వేరుగా రెండు తీర్పులను సుప్రీంకోర్టు ఇచ్చింది.

బోనస్‌చట్టంలోని 33, 34, 37 సెక్షన్‌లు రాజ్యాంగంలోని 14 వ మూలానికి విరుద్ధమని ఆ సెక్షన్లను రద్దుపర్చాలని సుప్రీంకోర్టు బెంచి మెజారిటీతో నిర్ణయం చేసింది.

ఈనిర్ణయానికి సుప్రీంకోర్టుబెంచిలో 3 గురు అనుకూలం కాగా, యిద్దరు వ్యతిరేకించారు

1962 సం॥ పూర్వం ఆయా ప్రదేశాలు ముందునాని, ట్రిబ్యునల్‌ముందునాని, పారిశ్రామిక వివాదాల చట్టం క్రింద విచారణలో వున్న వివాదాలకు ఈ చట్టాన్ని 33వ సెక్షన్ అన్వయించబోస్తుంది.

ప్రాతిపదిక సం॥లో బోనస్, ఒకానొక రేటు ప్రకారం చెల్లించబడినట్లయితే, మొత్తం లాభాలనుబట్టి, బోనసు, చెక్కుగట్టే పద్ధతి, శాశ్వతంగా కొనసాగాలని, 34 (2) సెక్షన్ ఆదేశిస్తున్నది. 37వ సెక్షన్ క్రింద, కేంద్ర ప్రభుత్వ, యూనియన్లందరల ఏకీకరణ వచ్చే చిక్కులను, అనుమానాలను తొలగించడానికి తగు చర్యలు తీసుకునేందుకు అధికారం కలిగివుంటుంది.

## మద్రాసు, ఆంధ్రలలో అపార నూనె నిధులు

### పరిశోధనలో వెల్లడైనట్టువారు

డెహ్రాడూన్, ఆగస్టు 5

దక్షిణ భారతంలోని కరైకల్ ప్రాంతంలో నూనె నిధులు అపారముగావున్నట్టు పరిశోధనలలో వెల్లడైంది. ఈ నూనె గనులు మద్రాస్ రాష్ట్రంలో మాత్రమేగాక ఆంధ్ర ప్రాంతానికికూడా విస్తరించి వున్నాయని నూనె, సహజ వాయువు కమిషన్ అధ్యక్షులు శ్రీ ఎస్. జె. జాస్సన్ నేడిక్కడ ప్రకటించారు

ఈ ప్రాంతంలో లభించే మొత్తం నూనె మధ్యప్రదేశానికి పంపిన పని, దీనిని బట్టి కనబడుతుంది. దీనిపై అయిదేళ్లు తమూరు చేయవచ్చునని ఆయన వివరించారు.

కరైకల్ ప్రాంతంలో నూనె దొరుకుతున్నదని తమ కార్యక్రమంలో నూనె పడింది. ఇప్పుడు సముద్రపు లోను, ఆంధ్రప్రాంతంలోను దాదాపు త్రవ్వకార్యక్రమం సాగుతున్నదని ఆయన పేర్కొన్నారు.

అస్సాం, పంజాబ్ రాష్ట్రాలలో మరిన్ని నూనె పరిశోధన కార్యక్రమం త్వరలో చేస్తామని, టూట్సులోత్తిలాంతంలో మరిన్ని నూనెపరిశోధన కృషి కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.



తి॥నే॥ తాతా పేరా మయ్యగారు

ది 28-7-66 గురువారం రాత్రి మా తండ్రిగారు తాతా శీతారామయ్యగారు మమ్మలను దుఃఖసాగరములో ముంచి స్వర్గస్థులైనారు. 11-8-66 గురువారం రోజు శీతారాంపురంలోని మా స్వగృహమందు పెద్ద కర్మ జరుగును. గనుక బంధు మిత్రు లందరకు ఈ ప్రకటన కాస్తా తెలుపుకొనుచున్నాము.

ఇట్లు,

తాతా పురుషోత్తంరావు,
తాతా నాగేశ్వరరావు,
తాతా హనుమంతరావు

అలుసిచ్చి తగదురా పెళ్ళికుమారా
హాస్యములాడితిరా వలపులచోరా!

బాబామూవీస్
కన్నెమనసులు

విశాలాంధ్ర

# ప్రజా విశ్వాసం కోల్పోయిన ప్రభుత్వం

లోక్ సభలో నాలుగు రోజులపాటు చర్చ జరిగినమీదట కేంద్ర ప్రభుత్వంపై కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ హిరేన్‌ముఖర్జీ ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం 61-267 ఓట్లలో ఓడిపోయింది. ప్రభుత్వానికిగల సంఖ్యా బలం దృష్ట్యా ఇది సహజం. ఇందుకు విరుద్ధంగా జరుగుతుందనికూడా ప్రస్తుతానికి ఎంచలేము,

కాని, చర్చ లో ప్రతిపక్షాల వాదు మాత్రమేగాక, కాంగ్రెసు పార్టీ సభ్యులు సైతం వ్యక్తం చేసిన అభిప్రాయాలను గమనిస్తే ఈ సమస్యపై వ్యక్తమౌతున్న ప్రజా ఆందోళన బోధపడగలదు. ప్రజల విశ్వాసాన్ని, పరిపాలించే నైతికహక్కునుప్రభుత్వం కోల్పోయిందని స్పష్టం కాగలదు.

ఇండిపెండెంటు సభ్యుడు ఫ్రాంక్ ఆంథోనీ రూక విలువ తగ్గింపును ఖండించ లేదు. కాని ఆయన అన్న మాట లివి :

"అమెరికా కాలి బూట్లను ఈ ప్రభుత్వం నాకుతున్నది."

శ్రీ కృష్ణమీనన్, లోగడ కాంగ్రెస్ కార్యవర్గ చర్చలలో, రూక విలువ తగ్గింపు నిర్ణయాన్ని ఖండించారు. పార్లమెంటులో అవిశ్వాస తీర్మానంపై పార్టీ శిక్షణకు కట్టుబడి, బాహాటంగా ప్రభుత్వాన్ని ఖండించక పోవచ్చు. కాని, రూక విలువ తగ్గింపు తిరిగి జరగకుండా జాగ్రత్త పడాలని ఆయన సూచించటం లోనే, ప్రభుత్వంపై కాంగ్రెసు వాదులలో సైతం ఎంతటి అవిశ్వాసం ఏర్పడ్డదో వ్యక్తమౌతున్నది.

అదే విధంగా, భగవత్ ఝా ఆజాద్, శ్రీ మోచ్. సి. మాథుర్ లాంటి పెక్కుమంది ప్రసంగాలు కూడా ప్రభుత్వానికి అభినందనే గాని, అభినందన మాత్రంకాదు.

తన పార్టీలో సైతం పెరుగుతున్నతః అసంతృప్తిని, గుర్తించ గలశక్తి, కేంద్రప్రభుత్వానికి లేకుండా పోయింది. ప్రధాని ఇందిరాగాంధి ఆత్మ సమర్థనగా ఇచ్చిన సమాధానమే ఇందుకు తార్కాణం.

అమెరికా ఒత్తిడి ఫలితంగా ఈ నిర్ణయం జరిగిందని ఆర్థిక మంత్రి స్వయంగా అంగీకరించారు, ఐనా అది ఒత్తిడికాదు, సలహామాత్రమేనని ఇందిరాగాంధీ నేటికీ వాదిస్తున్నారు.

రూకవిలువ తగ్గింపు ఆర్థిక సంక్షోభ పరిష్కారానికి మార్గమనే పాతవాదనను ఆమె ఇప్పటికీ పునశ్చరణ చేస్తున్నారు. ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించటానికి బదులు మరింత తీవ్రతరం చేయటానికే ఈ చర్యతోడ్పడుతున్నదని, ఆ చరణే రుజువు చేస్తున్నది.

ఈ నిర్ణయం తర్వాత ధరలు విపరీతంగా పెరిగాయి. ఎగుమతులు పెరగక పోగా తగ్గాయి. దిగుమతి సరుకుల ధరలు పెరిగి పెక్కు రాష్ట్రాలలో పరిశ్రమలు మూతపడుతున్నాయి.

రూక విలువ తగ్గింపు అమెరికా పట్ల లొంగుబాటు పైఖరిలో ఒక ఘట్టం మాత్రమే. ఈ లొంగుబాటును ప్రజానీకం నిలవరించక పోతే, మరిన్ని దుష్ఫలితాలు ఏర్పడగలవు.

ధరలను స్తంభింప చేయాలని శ్రీముఖర్జీ సూచించారు. ఆ సూచనను పరిశీలించ వలసిందేనని ఇందిరాగాంధి లోగడ ప్రకటించింది. కాని ప్రజలలో వ్యక్తమౌతున్న నిరసనదృష్ట్యారావచ్చు, ఆర్థిక మంత్రి శ్రీ శర్మన్ చౌధరి అలాంటి ఆలోచనేలేదని లోక్ సభలో అన్నాడు. ఆ ప్రకటనచేసిన దాదాపు మూడు రోజులకే ధరలను స్తంభింప చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు రాజ్యసభలో పాటిల్ ప్రకటించాడు. ఈ పరస్పర విరుద్ధప్రకటనల అర్థమేమిటి?

రూక విలువ తగ్గింపు దుష్ఫలితాలనరికట్టడానికి విదేశీ వ్యాపారాన్ని జాతీయం చేయాలని శ్రీ కృష్ణమీనన్ సూచించగా, ప్రధాని ఆ సూచనను తిరస్కరించింది. అలాచేస్తే ఆర్థిక వ్యవస్థలో ప్రజాస్వామ్యం నశిస్తుందని అదొక "నియమిత వ్యవస్థ" ఔతుందని ఆమె వెలిబుచ్చినభావాలు పెట్టుబడిదారీ స్వేచ్ఛా దోపిడీకి అనుమతివ్వాలనే ధోరణికి చిహ్నం.

చేసిన తప్పునుగుర్తించి కనీసం అందుకు పరిహారంగా కొన్ని గుత్త వ్యతిరేక చర్యలు తీసుకోవాలనే వైఖరిని ప్రభుత్వం ప్రదర్శించటంలేదు. మరింతగా అమెరికన్ గుత్తవర్గాలకు దేశీయ గుత్తవర్గాలకు సౌకర్యాలు కలిగించే దోరణినే ప్రదర్శిస్తున్నది, వేతనాల స్తంభన పేరుతో, కార్మిక మధ్య తరగతి వర్గాలపై దాడికి సిద్ధమౌతున్నది. ఇందిరా గాంధి, మురార్జీ దేశాయి, పాటిల్‌గారల ప్రకటనలే అందుకు తార్కాణం.

కనుకనే శ్రీ హిరేన్ ముఖర్జీ చెప్పినట్లు తర్వాత తీసుకోవలసిన చర్యలేవి అని చర్చించటమే అర్థరహితం. ప్రజా విద్రోహానికి పాల్పడిన, ఇంకాపాల్పడనున్న కేంద్ర ప్రభుత్వాన్ని, మొత్తంగా తొలగించటమే, తరువాత తీసుకోవలసిన చర్య.

కేంద్ర ప్రభుత్వం రాజీనామా ఇవ్వాలి అనే నినాదంతో సెప్టెంబర్ 1 న, ఢిల్లీలో కమ్యూనిస్టు పార్టీ జరపనున్న మహా ప్రదర్శనను జయప్రదం చేయటమే తరువాయి చర్య.

## అమెరికా రేడియో ప్రసార పథకాలకు స్వస్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 4

భారత దేశంలోని 320 జిల్లాలలో 320 ట్రాన్స్మిట్టర్లను స్థాపించాలని అమెరికా తలపెట్టిన పథకానికి స్వస్తి చెప్పబడినట్లు తెలుస్తున్నది.

ఈ పథకాలకి భారత ప్రభుత్వం లోగడ ఆమోదించింది. కాని దేశంలో ఇందుకు తీవ్ర ప్రతిఘటన వచ్చింది. అమెరికా సాంస్కృతి ప్రచారానికి ఈ ట్రాన్స్మిట్టర్ల కేంద్రాలు కాగలవని మన రేడియో, వాయిస్ ఆఫ్ అమెరికాను ఉపాంగంగా తయారవుతుందని దేశంలోని ప్రజాతంత్ర వాదులందరూ ఆందోళన వెలిబుచ్చారు. వీటన్నిటి ఫలితంగానే ఈ పథకానికి ప్రభుత్వం స్వస్తి చెప్పినట్లు రూఢిగా తెలుస్తున్నది.

ఈ పథకం విషయమై ప్రాథమిక పరిశీలనలు జరపడానికి పంపబడుచున్న బృందాన్ని ఇప్పుడు అమెరికా నిలిపివేసింది.

లోక్ సభలో, సమాచార మంత్రి రాజ్ బహదూర్ యిచ్చిన ఒక ప్రకటన చేస్తూ సాంకేతిక కారణాల దృష్ట్యా ఈ పథకాన్ని ప్రభుత్వం వదలుకున్న దన్నాడు.

జల్లాకొక రేడియో కేంద్రాన్ని స్థాపించితే అదనంగా చేయవలసిన సాంకేతిక ఏర్పాట్లు చాలా కష్టమని కనుక ఈపథకాన్ని వదలుకున్నామని ప్రభుత్వం అంటున్నది.

మన రేడియో శాఖలో పనిచేసే ఇంజనీర్లు సైతం ఈపథకానికి వ్యతిరేకత వ్యక్తంచేసినట్లుతెలుస్తున్నది. విదేశాలనుండి ఇంజనీర్లను తెప్పించాలనే దానిని సహజంగానే వారు వ్యతిరేకించారు.

## బొకారో ఉక్కు కర్మాగారానికి దేశీయ పరికరాలు

### సోవియట్ హామీ

న్యూఢిల్లి, ఆగస్టు, 4

తమ సహాయంతో నిర్మించే బొకారో ఉక్కుకర్మాగారం నిర్మాణంలోను, భిలాయ్ ఉక్కుకర్మాగారం విస్తరణకు భారతదేశంలో ఉత్పత్తికాగల సాంకేతిక, తదితర పరికరాలను వినియోగించగలమని సోవియట్ యూనియన్ భారతదేశానికి హామీయిచ్చింది.

బొకారో ఉక్కుకర్మాగారం నిర్మాణంలో వినియోగానికి లక్ష పదివేల టన్నుల వరకు రాంచీ భారీ ఇంజనీరింగ్‌కార్పొరేషన్‌కుఆర్డర్లు ఇవ్వగలమని సోవియట్ అధికారులు హామీ యిచ్చారు. భిలాయ్ ఉక్కు కర్మాగారం విస్తరణ పథకం అమలు సందర్భంలో, హిందూస్తాన్ ఎలక్ట్రికల్ కార్పొరేషన్ భారీ యంత్ర పరికరాల కర్మాగానికి కూడా యంత్రపరికరాల కొరకు పెద్ద మొత్తంలో ఆర్డర్లు లభింద గలవని భావిస్తున్నారు.

రాంచీ భారీ ఇంజనీరింగ్ కార్పొరేషన్ ఛైర్మన్, భారీ యంత్రపరికరాల కర్మాగారం జనరల్ మేనేజరు ఇటీవల సోవియట్ యూనియన్‌లో జరిపిన చర్చల సందర్భంలో వారికి సోవియట్ అధికారులు ఈ హామీ యిచ్చారు.

భిలాయ్ ఆరవ బ్లాస్ట్‌ఫర్నేస్‌కొరకు ఇప్పటికే భారీ ఇంజనీరింగ్ కార్పొరేషన్‌కు పెద్ద మొత్తంలో ఆర్డర్లు లభించాయి. ఈ కర్మాగార విస్తరణ కార్యక్రమంలో ఇరోకభాగం. ఇతర కర్మాగారాలనుండి కూడా ఈ సంస్థకు ఆర్డర్లు లభిస్తున్నాయి.

## విల్సన్ పై తిరుగుబాటు

### లేబరుపార్టీ వామపక్ష సభ్యుల చర్య

లండన్, ఆగస్టు 4

ధరలు, ఆదాయుల సవరణ బిల్లును సభలో ప్రతిపాదించ దానికి అనుమతించ వలసిందిగా కన్సర్వేటివ్ ప్రతిపక్షం తెచ్చిన తీర్మానంపై జరిగిన ఓటింగ్ సందర్భంలో లేబర్‌పక్షానికి చెందిన అనేకమంది సభ్యులు బ్రిటిష్ కామన్స్ సభనుంచి గైర్‌హాజరయ్యారు. పరితంగా లేబర్‌పక్షం మెజారిటీ 96 నుంచి ఒక్కసారి యాభై రెంటికి పడిపోయింది.

ఆదాయాలపై ఆంక్షలు విధించాలన్న విల్సన్ వైఖరిని నిరసనగా లేబరు పార్టీలోని విల్సన్ వ్యతిరేకులు ఈ పని చేశారు.

తిరుగుబాటుదార్లు 27 గురికంటె ఎక్కువ వుండరని లేబరుపార్టీ చీఫ్ విప్ అన్నారు. తిరుగుబాటుదార్ల సంఖ్య 40 కి పైగా వుండ వచ్చునని పరిశీలకులు అంటున్నారు.

కన్సర్వేటివ్ పక్షం తెచ్చిన తీర్మానం నేపథ్యం లేబర్ పార్టీలో చీలిక తేవడానికి ఉద్దేశింపబడింది. ఎందువల్లనంటే ముందే ఆ తీర్మానం స్థాయి సంఘం సమావేశంలో వీగిపోయింది.

లేబర్ పార్టీలో చీలికను సృష్టించటం ప్రతిపక్ష నాయకుడు ఎడ్వర్డుహీత్ పూర్తిగా జయప్రదమయ్యారు.

ప్రతిపాది ప్రభుత్వ పక్షంతో కలిసి ఓటు చేస్తున్న లిబరల్‌వర్గ సభ్యులు 12 గురు ఈ సారి ప్రతిపక్షంతో చేతులు కలిపారు. ఓటింగ్ వివరాలను ప్రకటించగానే ప్రతిపక్ష సభ్యులు మంత్రివర్గం రాజీనామా చేయాలని కేకలువేశారు.

## గన్నవరం తాలూకా కమ్యూనిస్టుసమితి సమావేశం

విజయవాడ, ఆగస్టు 5

గన్నవరం తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం ఆగస్టు 9 వతేదీ మధ్యాహ్నం 12 గంటలకు గన్నవరంలోని పార్టీ కార్యాలయంలో జరుగుతుంది. జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణం రావు, సెక్రటేరియట్ సభ్యులు శ్రీ మంత్రి రాజలింగయ్య సమావేశానికి హాజరవుతారు.

పంజాబు లేఖ

# పంజాబు పరిశ్రమలపై రూకవిలువ తగ్గింపు దుష్ఫలితాలు

రూక విలువ తగ్గింపు, దానికి సంబంధించిన ఇతర విధాన నిర్ణయాల వలన పంజాబులోని అనేక పరిశ్రమలు చాల నష్టపడ్డాయి అమృతసర్‌లోని జాళి వుత్పత్తిదారుల సంఘ ప్రతినిధి వర్గం జూలై 11 న పంజాబు గవర్నరును కలుసుకొని ఈ సంగతిని తెలిపినట్లు జూలై 12 వ తేదీ ట్రిబ్యూన్ పత్రిక వ్రాసింది.

కృత్రిమ నిల్కు, కృత్రిమ దారాలు, ఉలుబట్టలు మొదలయినవి నేసే 7 వేల పవర్ మగ్గాలు, ఒక రజను నూలు మిల్లులు అక్కడున్నాయి.

జాళి పరిశ్రమ ఒక్కటే 20 వేలమందికి పని చెప్తూంది. ఏటా 20 కోట్ల రూపాయల సరుకును ఉత్పత్తి చేస్తూంది. కార్మికులు కిచ్చే జీతాలే రమారమి రెండు కోట్ల రూపాయలవరకూ ఉంటుంది.

రూక విలువ తగ్గింపు జరిగాక, అంతవరకూ అమలులోవున్న ఎగుమతి ప్రోత్సాహక పథకాలను ఎత్తేశారు. ఫలితంగా అమృతసర్‌లోని కృత్రిమనిల్కు పరిశ్రమ సంక్షోభాన్ని ఎదుర్కొంటూంది. వారు ఏటా 90 లక్షల రూపాయల సరుకులను ఎగుమతి చేస్తున్నారు.

ఎగుమతి చేయడానికై వారివద్ద సరుకు కొంటున్న బొంబాయి ఎగుమతిదార్లు హఠాత్తుగా తమరిస్తున్న పరవతి పత్రాలను పునః సంహరించు కొన్నారు.

రమారమి 70 శాతం నేత సంస్థలు మూతపడిపోయాయి. మిగతావి వుత్పత్తి తగ్గించేయి.

కృత్రిమ నిల్కుబట్ట ఎగుమతిచేసే ఒక వుత్పత్తిదారు పరిస్థితులను యీ విధంగా వర్ణించేడు.

కృత్రిమ నిల్కు బట్ట వుత్పత్తి కయ్యే ఖర్చు దానికి విదేశాలలో లభించే ధరకు మించి వుంటూంది. అందుచేత దానిని ఎగుమతి చెయ్యడం దండుగ.

అయితే ఎగుమతి ప్రోత్సాహక పథకం క్రింద ఆనష్టం పూడ్చడంకన్న ఎక్కువే లాభిస్తూంది. ఉదాహరణకు కొన్ని దిగుమతులకు లైసెన్సులు లభించేవి. వానిని మూడింతల ధరకూడా లాభానికి అమ్ముకోగలిగేవాళ్ళం.

ఇప్పుడు పరిస్థితి మారింది. ఎగుమతి ప్రోత్సాహక పథకాలన్నింటినీ పునసంహరించుకొన్నారు. ఇంక రూక విలువ తగ్గింపు వలన విదేశీ మార్కెట్లలో ఇదివరకటికన్న తక్కువ ధర వచ్చి, ఎగుమతుల వలన నష్టాలు ఎక్కువ అవుతున్నాయి.

రెండోవేపున నూలు ధరలు పెరగడం వలన వుత్పత్తి ఖర్చులు పెరుగుతున్నాయి. కృత్రిమ నిల్కు దారం దేశంలోనే తయారవుతూంది. నిజమే కాని, ఆదారం వచ్చే గుజ్జును విదేశాలనుంచి దిగుమతి చేసుకోవాలి. రూకవిలువ తగ్గింపు ఫలితంగా ఆ గుజ్జు ధర పెరిగింది."

దీని అర్థం ఒక్కటే. రూక విలువ తగ్గింపువలన ఎగుమతులు పెరగడానికి బదులు కృత్రిమ నిల్కు పరిశ్రమకు సంబంధించినంతవరకుఎగుమతులునిలిచిపోయాయి. ఏదో ఒక విధమైన ఎగుమతి ప్రోత్సాహక పథకంలేకపోతే పరిస్థితి పాడవుతుంది.

లూధియానాలోని అల్లిక పరిశ్రమ కూడా దెబ్బతింది.

అల్లిక పరిశ్రమ అధ్యక్షులు శ్రీ కుల్ మూషణ్ జూలై 11 న లూధియానాలో పత్రికలవారితో మాట్లాడుతూ, కార్ఖానాలలో సరుకులు మూలుగుతూ వున్నాయని అన్నారు. మామూలుగా అయితే ఈ రోజుల్లో అల్లిక పనులకు తీరిక అనేది వుండేదికాదు.

### పనివారి నిరుద్యోగం

ఈ సంక్షోభం వలన ఇప్పటికే అనేక వేలమంది పనివారికి పనులు లేకుండా పోయాయి.

ఈ పరిశ్రమలో సంక్షోభం రావడానికి రూకవిలువ తగ్గింపు ఒక ప్రధాన కారణం.

జూన్ నెలకు ముందే చేసుకున్న కంట్రాక్టులలో ఇంకా సరుకు సప్లయి చేస్తే వుండని ఆర్డర్లకు మాటికి 47 శాతం ధరలు పెంచడానికి భారతీయ వర్తకులకు అనుమతిస్తూ మాస్కోలో జరిగిన ఒప్పందం వలన లూధియానాలోని అల్లిక పరిశ్రమకు బాగా సహాయం లభిస్తుంది.

* జలంధర్‌లోని క్రీడా పరికరాల పరిశ్రమ పరిస్థితి విదేశీ ద్రవ్యాన్ని సంపాదించే వానిలో ఒకటి. అది వుత్పత్తిచేసే దానిలో 70 శాతం, అంటే రమారమి ఒకటిన్నర కోట్ల రూపాయల మేరకు ఎగుమతి అవుతూంది.

కేంద్ర వాణిజ్య మంత్రికి క్రీడా పరికరాల పరిశ్రమ సమస్య అందచేసిన మెమొరాండం రూక విలువ తగ్గింపు వలన దాని ఎగుమతులుపడి పోయాయనీ, పరిశ్రమ భవిష్యత్తు అంధకారంగా వున్నదనీ, పరిశ్రమను బ్రతికించి పుంచేటందుకు ప్రభుత్వం తగిన రక్షణ యివ్వకపోతే లాభంలేకు తెలుపుకూంది.

రూక విలువ తగ్గింపు ఆ పరిశ్రమమొక్క ఎగుమతి అవకాశాలను అనేక రూపాలలో తగ్గించిందని ఆ మెమొరాండం తెలుపుకూంది. ఉదాహరణకి :

1. భారత, పాకిస్తాన్ పార్సిల్ పోస్టేజీ రేట్లలో తచ్చిన తేడా—

2. తయారైన క్రీడా పరికరాలకు విదేశాలలోని ఫ్రాచెరింగ్ ఏజంట్ల ఖర్చులు పెరిగి పోవడం.

3. దిగుమతి అయిన నూడి సరుకులూ, సహాయక వస్తువులూ ధరలు 37.5 శాతం పెరగడం.

4. క్రీడా పరికరాల పరిశ్రమకు కావలసిన ముడిసరకులు, వస్తువులు తెప్పించుకొనే టప్పుడు ఎగుమతి చేసే వస్తువుల విలువలో 20 శాతం మేరకు సరుకు దిగుమతి చేసుకొనే అధికారాన్ని కల్పిస్తూ ఇదివరకు ఎగుమతి దారులకు యిచ్చిన సౌకర్యాలను రద్దు పరచారు.

రూక విలువ తగ్గింపువలన కల్గిన దుష్ఫలితాలను తొలగించేటందుకు దన రూపంలో సబ్సిడీ యివ్వాలనీ, దిగుమతి సుంకాలు తీసెయ్యాలనీ, ఈ మొదలయిన సౌకర్యాలు కావాలని సమ్ముయ్ డిమాండ్ చేసింది.

## సూడాన్‌లో మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటు

ఖార్టూమ్, ఆగస్టు 4

సూడాన్ నూతన ప్రధానమంత్రి సాదిక్ ఎల్ మహది నేడు తన మిశ్రమ మంత్రివర్గం లోని వారి పేర్లను ప్రకటించాడు.

పదిరోజులక్రితం మొహ్మద్ అహ్మద్ మహ్‌గూబ్ మంత్రివర్గం రాజీనామా యిచ్చిన కారణంగా సూడాన్‌లో ఈ నూతన మంత్రివర్గం ఏర్పడింది.

## పరిపాలనా యంత్రాంగపటిష్ఠతకై చర్యలు

### తీసుకున్నట్టు నందా వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 4

శాంతి భద్రతల సమస్య తీవ్రంగా వున్న ప్రాంతాలలో పరిపాలనా యంత్రాంగాన్ని పటిష్ఠం చేయటానికి పలు చర్యలు తీసుకోవటం జరిగిందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం సమావేశంలో నేడు హోం శాఖ మంత్రి శ్రీ నందా చెప్పాడు.

ప్రజల ఇబ్బందులను పార్టీలు తమ స్వలాభాలకు వినియోగించుకుంటున్నాయని ఆయన ఆరోపించాడు.

దేశంలోని కొన్ని ప్రాంతాలలో దేశ అవిచ్ఛిన్నతకు, సార్వభౌమాధికారానికి కొన్ని శక్తులవల్ల ప్రమాదం ఉన్న దృష్ట్యా, సమస్యాయ చర్యల అవశ్యకతగలదని శ్రీ నందా అన్నాడు.

## చైనాకు విమాన యాన సర్వీసులు

### నడుపుటకు బ్రిటిన్ సంసిద్ధత

లండన్, ఆగస్టు 4

బ్రిటిష్ ప్రభుత్వ అధ్యక్షుడైన నిర్వహించబడే విదేశీ యాన విమాన సంస్థ (బి. ఓ. ఏ. సి.) తన విమాన సర్వీసును చైనాకు విస్తరించ జేయాలని భావిస్తున్నదని ఆ సంస్థ చైర్మన్ సర్‌గైల్స్ నేడిక్కడ చెప్పాడు.

పత్రికా విలేఖరుల సమావేశంలో ఆయన హాంగ్‌కాంగ్‌కు ఈ విషయంపై 18 మాసాలుగా బిటిష్, చైనా ప్రభుత్వాలకు మధ్య చర్చలు జరుగుతున్నాయని తెలిపాడు. మొదట్లో హాంకాంగ్‌నుండి పెంకింగ్‌కు, ఆస్ట్రేలియా నుండి సూదరి హాంకాంగ్‌కు గాక పెకింగ్‌కు విమాన యాన సర్వీసులు ప్రారంభించాలని కొంటున్నట్లు ఆయన చెప్పాడు.

పత్రికా సమావేశంలో ఆయన హాజరుకూడా ఈ విషయంపై 18 మాసాలుగా బిటిష్, చైనా ప్రభుత్వాలకు మధ్య చర్చలు జరుగుతున్నాయని తెలిపాడు. మొదట్లో హాంకాంగ్‌నుండి పెంకింగ్‌కు, ఆస్ట్రేలియా నుండి సూదరి హాంకాంగ్‌కు గాక పెకింగ్‌కు విమాన యాన సర్వీసులు ప్రారంభించాలని కొంటున్నట్లు ఆయన చెప్పాడు.

# యుద్ధ విరమణ ప్రాంతంపై నాలుగోసారి అమెరికా విమానాల అగ్నివర్షం

## వియత్నాం యుద్ధవిస్తరణను సైనిక సమీకరణను తీవ్రంచేస్తున్న జాన్సన్ ముఠా

వాషింగ్టన్, ఆగస్టు 5

వియత్నాంలో యుద్ధ విరమణ ప్రాంతంపై నాలుగో దఫా నేడు అమెరికన్ విమానాలు బాంబులు వేశాయి. వియత్నామ్‌లో దురాక్రమణ యుద్ధాన్ని విస్తరింపచేయడానికి అమెరికా ప్రభుత్వం సైనిక సమీకరణ తీవ్రం చేస్తున్నది.

అమెరికన్ దురాక్రమణ దాడులు ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని తిక్కరిస్తూ, జెనీవా ఒప్పందాలను ఘోరంగా ఉల్లంఘిస్తూ, వియత్నామ్‌లోని యుద్ధ విరమణ ప్రాంతంపై నేడు మరొక అగ్నివర్షం కురిపించాయి. ఈ ప్రాంతంపై అమెరికా యుద్ధ విమానాలు దాడిచేయడ ఇది నాల్గోసారి.

ఇది ఇలా వుండగా, అక్టోబరు నెలలో అమెరికాలో 46,200 మంది ఆదనపు సైనికులను సమీకరించడానికి జాన్సన్ ప్రభుత్వం నిర్ణయించింది. కొరియా యుద్ధం తరువాత ఒకనెలలో ఇంతపెద్ద సంఖ్యలో సైనిక సమీకరణకు అమెరికా ప్రభుత్వం ఎన్నడూ తలపడలేదు.

నిన్న ఉత్తర వియత్నామ్ రేవుపట్టణమైన హైఫాంగ్ నగరంపై అమెరికా యుద్ధవిమానాలు మళ్ళీ అగ్నివర్షం కురిపించాయి. మూడు శత్రు విమానాలను ఉత్తర వియత్నామ్ సైనిక బలాలు నేలకూల్చాయి.

## రాజమండ్రిలో హర్తాళ్

రాజమండ్రి, ఆగస్టు 5

ఆహార కల్తీనిరోధచట్టం క్రింద వర్తకులకు కఠిన శిక్షలు విధించడాన్ని వ్యతిరేకిస్తూ, నేడు రాజమండ్రి వర్తకసంఘం హర్తాళ్ ప్రకటించింది. హోటళ్ళు, పూరగాయల మార్కెట్లు, పాల సరఫరా అన్నీ బంద్ అయినాయి. ఇండ్లకూ, హాస్పిటళ్ళకూ కూరపాలు పోయలేదు.

## రైళ్లు లగ్న వేళలను అంతగా తప్పటం లేదట

### లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 5

ప్రయాణీకుల రైళ్ళు నిర్ణీతవేళలో తమవాక పోకలు సాగించటంలో 1965 జూలై నుండి 1966 జూన్ వరకు గడిచిన సంవత్సరంలో కొద్దిగా అభివృద్ధి జరిగిందని రైల్వేశాఖ డిప్యూటీ మంత్రి శ్రీరామ్ సుభగ్ సింగ్ లోక్‌సభలో నేడు అన్నాడు.

దేశంలో దుర్భిక్ష పరిస్థితులు, వరదలు, అలజడులు, బంద్‌లు, సరిహద్దు వివాద ఉద్యమాలు, ఆహార ఆందోళనలు మొదలగునవి రైళ్ళు సరియైన వేళలకు రాకపోకలు సాగించటం అసాధ్యం చేస్తున్నవని అన్నారు.

రైళ్ళు నిర్ణీతవేళలకు తప్పకుండా రాకపోకలు సాగించేందుకు కొన్ని చర్యలు తీసుకోబడ్డాయని చెప్పారు.

ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ స్పోర్ట్స్ కంట్రోలింగ్ బోర్డు అ సంస్థ జనరల్ మేనేజరు శ్రీ ఏ. ఎస్. బామ్ అధ్యక్షతన ఏర్పాటు చేయబడింది. దీని ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో వుంటుంది.

# ఆలోచనకు వ్యతిరేకంగా జీవితభీమా ఉద్యోగుల పోరాటం

('విశాలాంధ్ర' ప్రత్యేక విలేకరి శ్రీ అజయ్‌దాస్ గుప్తా)

అఖిల భారత భీమా వుద్యోగుల సంఘం ఆరవ మహాసభ జూలై 20 నుంచి 23వరకూ ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో జరిగింది. జూలై 12 న జరిగిన ఉత్తరప్రదేశ్ బంద్ నేడు ఇంకా సాగుతూనేవుంది. రాష్ట్రప్రభుత్వోద్యోగులు, రోడ్డే కార్మికులు మొత్తంగా సమ్మె సాగిస్తూనే వున్నారు. ఆ సందర్భంలో జరిగిన ఈ మహాసభ భారత ప్రభుత్వమూ, జీవిత భీమా కార్పొరేషనూ స్వయంచలిత యంత్రాలను ప్రవేశపెట్టేఆలోచనలతో ఎలక్ట్రానిక్ కంప్యూటర్లను నెలకొల్పడానికి అనుమతి తెలుపుతూ ఒక రోజు సమ్మె చేయాలని నిర్ణయించారు. ఆ నిర్ణయాన్ని బలపరుస్తూ కేంద్ర ట్రేడ్ యూనియన్లనాయకులూ, రాజకీయపార్టీలనాయకులు ముఖ్యంగా సం.సో.పార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్. ఎమ్. జోషీ, భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ సి. రాజేశ్వరరావుగార్లు చేసిన ఉపన్యాసాలు చాలా ఉత్తేజం కలిగించాయి. పట్టణంలో 144 సెక్షను అమలు జరుగుతూంది. వీధులలో రాష్ట్ర సాయుధ పోలీసు దళాలు గస్తీ తిరుగుతున్నాయి. ఆ సందర్భంలో భీమా ఉద్యోగుల పోరాట నన్నద్ధత నూర వాతావరణానికి మరింత ఉత్తేజం కలిగించింది.

1964 జనవరి నుంచి 1966 జూన్ వరకూ జరిగిన కార్యకలాపాల సమీక్షలో అఖిల భారత భీమా వుద్యోగుల సంఘం స్వయంచలిత యంత్రాలను ప్రవేశపెట్టడానికి వ్యతిరేకంగా ప్రారంభించిన వుద్యమం విస్తృతంగా కనబడుతుంది. ట్రేడ్ యూనియను సంస్థలూ, దేశంలోని ప్రజాతంత్ర శక్తులూ ఆ విధమైన వుద్యమాన్ని ప్రారంభించి దానిని నిర్మించడం లో ప్రముఖ పాత్ర వహించిన భీమావుద్యోగుల సంఘం పాత్రను జూలై 28 న జరిగిన రంగసభలో ఉపన్యసించిన ట్రేడ్‌యూనియన్ల, రాజకీయపార్టీల ప్రతినిధులు ఎంతగానో మెచ్చుకున్నారు. దేశ. విదేశాలలోని ట్రేడ్ యూనియన్లు, ప్రముఖ వ్యక్తులు, సామాజిక సేవకులు పంపిన సందేశాలలో అభినందనలు తెలిపారు. 1965 డిసెంబరులో ఢిల్లీలో జరిగిన మేనేజరు వ్యతిరేకంగా సదస్సు జరిపారు. తరువాత రాష్ట్రాలలో తాలూకా స్థాయిలకంటా 250 వరకూ సదస్సులు జరిగాయి. పెద్ద పట్టణాలలోనేకాదు, జీవితభీమా సంస్థ కార్యాలయంవుండే చిన్న పట్టణాలలోకూడ కార్మిక సంఘ కార్యకర్తలు, రాజకీయ పార్టీల కార్యకర్తలు, విద్యావేత్తలు, లాయర్లు, డాక్టర్లు, సామాజిక కార్యకర్తలు, పౌరశాస్త్రేయులు-ఒకరేమిటి వివిధ తరగతులకు చెందిన ప్రజలు పుష్కలంగా లిచ్చేరు. విన్నారు. ముఖ్యంగా జీవితభీమాసంస్థలో కంప్యూటర్లను ప్రవేశ పెట్టడానికి, ఓ క్రమం, ఆలోచన లేకుండా దేశంలోకి ఎలక్ట్రానిక్ కంప్యూటర్లనితెచ్చి పనిలో పెట్టడానికి వ్యతిరేకంగా తామూ గొంతు కలిపారు.

ఈ ఆందోళన సంతతూ వృద్ధిలో పెట్టుకొని, ఒకరోజు సమ్మె చేయాలని సభనిర్ణయం తీసుకొంది. అంటే సెప్టెంబరులో కార్యవర్గం సమావేశమయి తేదీని నిర్ణయించుకుంటుంది.

తెంగో వేపున ఇటీవలలో మేనేజర్ మెంటు చాలవరకు బిర్ర బిగియడం కనిపిస్తూంది. ప్రమోషన్ల పద్ధతి, వుద్యోగులకు యిండ్ల పథకం, వైద్య సహాయ పథకం, వుద్యోగ నిబంధనలలోని ప్రజాతంత్ర వ్యతిరేక షరతులు, (వానిని హైకోర్టు అ వరకే లోనిపుచ్చింది). వుద్యోగుల అనేక స్థానిక, విభాగ గతభాధలు మొదలగువాని విషయంలో ఇది కనబడింది.

జీవిత భీమా కార్పొరేషను అధికారులు సహకరించడం లేదనీ, ఏదీ తేల్చకుండా నానబెట్టడం ఎక్కువయిందనీ. అనేక వాగ్దానాలను, దాదాపుగా మీరి వర్తిస్తున్నారనీ గత రెండున్నర సంవత్సరాలలో రుజువయిన దని సమావేశం గమనించింది. క్రమశిక్షణ నియమావళి గురించి భీమా కార్పొరేషను మేనేజ్‌మెంటూ, భారత ప్రభుత్వ మూ కనబడుతున్న కోరికలే, చేస్తున్న పనులూ మహాసభలో చర్చింపబడినాయి. పత్రత్రయ సమావేశంలో క్రమ శిక్షణ నియమావళిని అంగీకరించి ఏడాది దాటిపోయింది. అయినా నేటివరకు సభ్యత్వాన్ని సరిచూడడం కూడా హర్తికాలేదు. వుద్యోగులలో 90 శాతానికి మించి చేరిన అఖిలభారత భీమా వుద్యోగుల సంఘాన్ని ఏకైక కార్మిక ప్రతినిధినిగా గుర్తించ వలసింది. ఇంతవరకు

## లక్నో మహాసభ సమీక్ష

జరగలేదు. కాని, ఆటోమేషన్ వ్యతిరేక ఉద్యమానికి సంబంధించిన ప్రదర్శనలు మొదలయిన వానిని గురించి మేనేజ్‌మెంట్ నోటీసులిస్తూంది. జాబులు వ్రాస్తూంది. భీమా వుద్యోగుల సంఘాన్ని గుర్తించనిదే నిబంధనలను పాటించేదాన్నగతనని ఏక పక్షంగా స్వీకరించ దన్నారు. త్వరలో భీమా ఉద్యోగుల సంఘాన్ని గుర్తించకపోతే నిబంధనలను నిరాకరించవచ్చునన్నారు.

జీతాల స్కేళ్ళు, అలవెన్సులు, సౌకర్యాలు, బోనసు విషయమై ఇప్పుడు అమలు జరుపుతున్న విధానాలు 1966 డిసెంబరు 31 న ముగిసిపోతాయి. సమావేశంలో కొత్త డిమాండ్ల పట్టిక చర్చింప బడింది. గత మూడు సంవత్సరాలుగా జీవన వ్యయ ప్రమాణం అతివేగంగా పె

# ఢిల్లీ మహాప్రదర్శనను జయప్రదం చేయండి

## మారెళ్ల బహిరంగసభలో శ్రీ ఎల్లమందారెడ్డి విజ్ఞప్తి

కనిగిరి, ఆగస్టు 4

ప్రజల సమస్యలను వేటినీ ఇన్నాళ్ళయినా పరిష్కరించని ప్రభుత్వ విధానాలకు నిరసనగా జరుగనున్న ఢిల్లీ మహా ప్రదర్శనమ జయప్రదం చేయాలని కమ్యూనిస్టు నాయకులు శ్రీ జి. యల్లమందారెడ్డి, యం, పి, గారు మారెళ్ళ బహిరంగ సభలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

నెల్లూరుజిల్లా కనిగిరి తాలూకా మారెళ్ళ గ్రామములో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన గొప్ప బహిరంగసభ జరిగింది. సభకు చుట్టుప్రక్కల నున్న నేరేడుపల్లి, జంగంపల్లి, ముదుశర్మ, పెదపల్లోనల్లి నుంచికూడా ప్రజలు హాజరయ్యారు. రెండువేలకు పైగా ప్రజలు హాజరయ్యారు. సభకు గ్రామ పంచాయితి సర్పంచ్ శ్రీఎడ్లపల్లి వెంకటసుబ్బయ్య గారు అధ్యక్షత వహించారు.

సభలో రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ గుజ్జుల యల్లమందారెడ్డి, యం. పి. ఉపన్యసిస్తూ యిలా చెప్పారు:

"గత వారమునుండి పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నాయి. పార్లమెంటు సమావేశాలు గందరగోళంగా జరిగాయి. కమ్యూనిస్టు సభ్యులను కొంతమందిని బయటికికూడా వంపారు. కారణమేమిటి? ప్రభుత్వ ప్రజావ్యతిరేకవిధానాలకు వ్యతిరేకంగా మనపార్టీ విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రతిపాదించినది. దాన్ని దెబ్బగొట్టాలని ప్రభుత్వం ప్రయత్నించినది. ప్రభుత్వ శత్రు సాగనీయక పోవటం వల్లనే కాంగ్రెసు మెజారిటీతో మన సభ్యులను కొంత మందిని బయటకు వంపారు.

మూడు ప్రణాళికలు అమలు జరిగాయి. కాని ప్రజల సమస్యలు యింతవరకు సక్రమంగా పరిష్కారం కాలేదు. నాల్గోప్రణాళిక యింతవరకు రూపొందించ బడలేదు. అమెరికా సహాయముంటేనే కాని మన ప్రణాళిక అమలు జరగదనే తప్పు ఆలోచనలో, ప్రధులతో దేశాన్ని ముంచారు. అందుచే రూపాయి విలువను కూడా తగ్గించి దేశానికెంతో ద్రోహం చేశారు. ప్రతము చెడ్డా సుఖం దక్కనట్లు, రూపాయి విలువ తగ్గించినా అమెరికా మొండిచేయి చూపుతోంది. తుదకు గోధుమలకు కూడా డాలర్లు కావాలని కోరుతోంది.

కాని, రెండోవైపు కమ్యూనిస్టురాజ్యాలైన సోవియట్ రష్యా సుమారు 900 కోట్ల రూపాయల సహాయం చేస్తామని ఎంతో ఉదారంగా ముందుకొచ్చింది.

ప్రభుత్వము, ప్రజా సమస్యలను పరిష్కరించలేక నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నది. యు. పి. ప్రభుత్వోద్యోగుల సమ్మెపై నిర్బంధ విధానాన్ని కొనసాగించినది. యు.పి.లో కమ్యూనిస్టు పార్టీ నాయకులను అరెస్టు చేసినది, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి. సెప్టెంబరు 1 న ఢిల్లీలో జరిగే యాత్రను జయప్రదం చేయండి.

మన రాష్ట్రములో కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మెను పిలుపిచ్చాయి. ఈ ప్రజా పోరాటాన్ని మనము బలపరచాలి. రాష్ట్రములోని ఆధ్యుదయ రాజకీయపార్టీలు ఆంధ్రప్రదేశ్ బంద్‌ను సాగించుటకు చర్యలు తీసుకోవాల్సిన సమయము వచ్చినది. గ్రామసీమల్లో ప్రజలంతా యీ ఉద్యమాన్ని బలపరచాలి.

తర్వాత తాలూకా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ యస్. హనీఫ్‌గారు మాట్లాడుతూ బంజరు భూములు పేదలకు పంచనిదే ఆహార సమస్య పరిష్కారం గాదన్నారు. తాలూకా సమితి కార్యదర్శి శ్రీ కోపటిగుంట భీమయ్యగారు మాట్లాడుతూ, కనిగిరి తాలూకాలో హరిజన, రైతులు తమ తమ సంఘాలలో చేరి తమ హక్కులకోసం పోరాడాలని ఉద్బోధించారు.

సదస్సానంతరం పైడిపాడు రామమోహన్ నగరం వారిచే సీతారామరాజు బుర్రకథ గ్రామ్యముగా చెప్పబడినది.

# గుత్తి తాలూకాలో గడ్డి, ధాన్యం డిపోలకై రాయబారం

గుత్తి, ఆగస్టు 4

అనంతపురంజిల్లా గుత్తిలో జిల్లా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ వి. యస్. రంగస్వామి, శ్రీ, బి. ఇబ్రహీము, శ్రీ వై. వెంకటప్పగార్ల నాయకత్వాన గుత్తితాలూకా తహశీల్ దారు వద్దకు ఆగస్టు 1 వ తేదీన రాయబారం జరిగింది. వారు తహశీల్దారుని ఒక మహజరును సమర్పించారు.

గుత్తి తాలూకాలో పశువులకు మేతలేదు. పశువులకు మేతలేక, ప్రభుత్వం గుత్తిలో ఒక పశువుల మేత డిపో పెట్టాలి. గ్రామాలలో ధాన్యపు డిపోలు పెట్టాలి. గుత్తి, గుంతకల్, పామిడి పట్టణాలలో కొన్నల డిపోలు పెంచాలి. పిల్లలను మోసికొనివారికి గంజి కేంద్రాలు పెట్టాలి. ప్రభుత్వం యిప్పు మేత అప్పులు ఇస్తే. లు కోసుకుంటా యిప్పుడే అని అంటూనే కోరారు.

గుత్తి తహశీల్దారుగారు ఒడబుచెప్పుతూ అతి త్వరలో 20 బస్తాలు కొండగట్టి తెప్పించి ఉన్నామనీ, ధాన్యపు గ్రామాలకు ప్రజాసంబంధుడుబట్టి యిస్తామనిచెప్పారు. ఇన్సిలించి పై అధికారులతో చర్చించి చేయాలని అతి తన చేతిలో లేనిదిచెప్పారు. గంజి కేంద్రాలు, కమ్యు పశువులు పెట్టించే అధికారం ప్రభుత్వం చేతిలో వుందని, తన కేవలైన పనులు మాత్రం చేస్తానని చెప్పారు.

# యావజ్జీవ శిక్షపడిన మంగయ్యకు బెయిల్ పొడిగించబడు

నడికుడి, ఆగస్టు 4

నడికుడి గ్రామానికి తు సంఘ కార్యకర్త వంకాయలపాటి రామయ్య హత్య కేసులో యావజ్జీవ శిక్షపడిన గోళ్ళ మంగయ్యకు బెయిలు పొడిగించబడకపోతే ఆగస్ట్ పర్యటనకు తీసుకోవాలని కోరుతూ జిల్లాకలెక్టరు శ్రీ తుంగపాటి నాగిరెడ్డిగారు ప్రకటిస్తున్నారు.

"వల్లూరు తాలూకా నడికుడి గ్రామ రైతు సంఘ కార్యకర్త వంకాయలపాటి రామయ్యను గత సంవత్సరం జూలై 2 వ తేదీన అగ్రామవాస్తవ్యులు గోళ్ళ మంగయ్య మరి 7గురు కలిసి హత్య చేసిన కేసులో ముద్దాయిలందరికి గుంటూరుజిల్లా అడిషనల్ సెషన్సు జడ్జిగారు గత నవంబరులో యావజ్జీవ కారాగార వాసశిక్ష విధించియున్నారు. ముద్దాయిలందరినీ రాజమండ్రి సెంట్రలు జైలుకు పంపారు. ముద్దాయిలు హైకోర్టులో అప్పీలు చేసుకొని బెయిలు కు పెట్టగా మొదట్లో 1 వ ముద్దాయి గోళ్ళ మంగయ్యకు తప్ప మిగతా 7 గురికి బెయిలు మంజూరు చేసియున్నారు. దర్మిలా యీ సంవత్సరం ఏప్రిల్ నెలలో 1 వ ముద్దాయి గోళ్ళ మంగయ్యకు హైకా ఆరోగ్యకారణాలపైన అంటూ 4 మాసములు బెయిలు యివ్వగా నడికుడి గ్రామం వచ్చియున్నాడు. అయినకు వాస్తవంగా ఏ విధమైన జబ్బు లేనందున ఆసుపత్రిలోనూ చేరియుండలేదు. ఎవ్వటా వైద్యచికిత్సకూడా లేదు. నడికుడిగ్రామంకు వచ్చినది మొదలు మరల అతనూ, అతని సహచరులు కలిసి చనిపోయిన వంకాయలపాటి రామయ్య బంధువులపైనను, మాని కేసులో సాక్ష్యం చెప్పిన వారి పైనను, ప్రత్యక్షులపైనను విపరీతమైన దౌర్జన్యాలు సాగించుచున్నారు. తప్పుడు రిపోర్టులు ఇచ్చి కేసులు బనాయిస్తున్నారు. ఈ విషయాలపై లోగడ అనేక పర్యాయములు పోలీసు ఇన్స్పెక్టరు జనరల్ మొదలు క్రింది పోలీసుఅధికారుల వరకు నడికుడి గ్రామప్రజలు మహజరు పిటిషన్లు పంపుకొని యున్నారు. అయినప్పటికి యింతవరకు ఎలాంటి చర్యలు తీసుకొని యుండలేదు.

ఇంతేగాక ఒకటవముద్దాయి గోళ్ళ మంగయ్యకు హైకోర్టువారు మంజూరు చేసిన నాలుగుమాసముల బెయిలు యీనెల 13 వ తేదీతో పూర్తికానున్నట్లు తెలియుచున్నది. ఏమీ జబ్బులేకపోయినా మరల ఏదోవక రకంగా జిల్లా మెడికలు అధికారుల సర్టిఫికెట్టు సంపాదించుకొనుటద్వారానైనా, లేదా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగిగా చేరగా జబ్బు అని చెప్పి బెయిలు పొడిగించుకొనుటకు ప్రయత్నాలు చేయుచున్నట్లు తెలియుచున్నది. ఈ విషయాలపై ఇప్పటికే నడికుడి గ్రామ ప్రజలు మహజరు పిటిషను ద్వారా ఇనస్పెక్టరు జనరల్ మొదలు అందరు పోలీసు అధికారులనున్నూ, జిల్లా మెడికల్ ఆఫీసరు, గుంటూరు జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంటు గారికి తెలియ చేసుకొని యున్నారు.

గాబట్టి అలాంటి తప్పుడు మెడికల్ సర్టిఫికెట్లు సంపాదించకుండా వైద్యాధికారులు, పోలీసు డిపార్టు మెంటువారు వెంటనే తగు చర్యలు తీసుకొనుట ద్వారా యావజ్జీవ కారాగార వాస శిక్ష పడిన గోళ్ళ మంగయ్యకు తిరిగి బెయిల్ పొడిగింపబడకుండా వుండేందుకు తక్షణ చర్యలు తీసుకొనుట ద్వారానూ, గ్రామంలో ముద్దాయిల దౌర్జన్యాలను అరికట్టుటకు పూనుకోవాలని కోరుచున్నాను".

# నిరశనదీక్షకు పార్వతీపురం స్వర్ణకారుల నిర్ణయం

పార్వతీపురం, ఆగస్టు 4

శ్రీకాకుళం జిల్లా పార్వతీపురం తాలూకా స్వర్ణకార కార్మిక సంఘ సర్వసభ్యసమావేశం ఆగస్టు 2 వ తేదీన శ్రీ కంగటివారి దేవాలయంలో సంఘ అధ్యక్షులు శ్రీ అరికోటి సర్కిపోవారి అధ్యక్షతన జరిగింది.

అఖిలభారత స్వర్ణకార సంఘం ఆదేశంపై బంగారు కంట్రోలు రద్దుకు నిరసనగా తాలూకా సమీపాలలో విస్తృత ప్రచారం చేసి ఆగస్టు 9 వ తేదీన పార్వతీపురం పట్టణపెట్టు ఆఫీసువద్ద స్వర్ణకార కార్మికసంఘ కార్యదర్శి శ్రీ కంగటి దేవాలి నాయకత్వాన సామూహిక నిరాహారదీక్ష జరుపుటకు తీర్మానించడమైనది.

అఖిలభారత స్వర్ణకార సమితి అధ్యక్షులు శ్రీ ఎల్లిధ్రీలో బంగారు కంట్రోలును సమసిగా జరుగనున్న నిరవధిక నిరాహార దీక్ష నకి మద్దతు పంపించుటకు తీర్మానించడమైనది.

# విశాఖపట్నంలో స్థానాపతి రుక్మిణమ్మ గారికి సన్మానం

విశాఖపట్నం, ఆగస్టు 1

కవితాసమితి సృష్టికర్త శ్రీ మారేపల్లి రామచంద్రశాస్త్రిగారు - అనారోగ్యం వల్ల సమితి సభ్యులు దక్కనిని మార్గం నంతరించుకున్నారు. స్థానాపతి రుక్మిణమ్మగారు కవితాసమితి కార్యదర్శిని. మేమంతా కవితా సమితిలో కలసి మెలసి పని చేసిన వాళ్ళం శ్రీమతి రుక్మిణమ్మగారు దక్కని పదనంలో "దే వీ భాగవతం" వ్రాసి సామాన్యులకు అందించారు. కవులకు, రచయితలకు ప్రభుత్వంవారు 116 రూపాయలిచ్చి సత్కరిస్తున్నారు. ఈ సహాయం తాత్కాలికం. కవుల రచనలు సూర్యరశ్మిని సోకిన వి అరుదు. గ్రంథ ప్రచురణకు రచయితలకు ప్రభుత్వం సహాయం చేయకం ఎంతైనా అవసరం. రచయితలకు కోపరేటివ్ సొసైటీలు ఏర్పాటుచేసి, ప్రభుత్వం గ్రాంటుఇచ్చి వారి రచనలు ముద్రిస్తే బాగుంటుంది. సాహిత్య అకాడమీ పూర్వగ్రంథాలనే అచ్చువేసి జమిందారులకు, లైబ్రరీలకు అంటగట్టుటలో పుండేటట్టు చేస్తున్నారు. సామాన్యులకు అందుబాటులో లేవు. రుక్మిణమ్మ గారికి జరిగిన యీ సన్మానానికి సమితి సభ్యుల మయిన మేమంతా ఆనందిస్తున్నాము" అని క్వీన్ మేరీస్ హయ్యర్ సెకండరీ స్కూల్లో జరిగిన సన్మాన సభలో శ్రీతెన్నేటి విశ్వనాథంగారు అన్నారు.

జిల్లా విద్యా శాఖాధికారి శ్రీ అకెళ్ళ గోపాలరావుగారు తమ స్వాగతోపన్యాసంలో అవధానాన్ని కథలూ, కావ్యాలూ వ్రాశారంటే వింతగానూనే లోకులలో రుక్మిణమ్మగారు కావ్యరచన ప్రారంభించారు. 1928 నుండి యీనాటి వరకూ మీరు రచనా వ్యాసంగం కొనసాగిస్తూనే వున్నారు. మీ కావ్యకావ్యాలలో "కావేరినీ", కథలలో "దయ్యాలు" చాలముఖ్యమైనవి. 1952 లో గృహలక్ష్మీ పత్రిక రుక్మిణమ్మగారికి స్వర్ణకంకణం బహూకరించింది. ఈ వేళ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమె సారస్వతసేవను గుర్తించి సన్మానిస్తోంది అన్నారు.

శ్రీ రాంభట్ల లక్ష్మీనారాయణగారు మాట్లాడుతూ, మొదట శ్రీమతి రుక్మిణమ్మగారు గ్రాంథికంలో రాశారని. కాలానుగుణంగా వ్రకావయిత్రియై ప్రజాబాహుళ్యానికి వ్రాశారని అన్నారు.

శ్రీమతి రుక్మిణమ్మగారు తమ సమాధానంలో యిలా అన్నారు:

"ఇంటింటా చదువుకున్న స్త్రీ వుంటే, దేశం బాగుపడుతుంది. నేను నాల్గోజాతి వరకూ చదివాను. స్వయం కృషివల్లే పైకి వచ్చాను. స్త్రీ అయినా పురుషుడైనా ప్రతిభ వల్ల పైకి వస్తారు. స్త్రీ విద్య సంపాదనకే గాక, సామాన్యస్త్రీల విద్యా విజ్ఞానాభివృద్ధికి తోడ్పడాలి."

తరువాత తమ స్వీయ కవిత చదివి వినిపించి.

శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ప్రభుత్వం తరపున మూడు పదహారు రూపాయలు, శుద్ధపట్టు చీర, ఎత్తు యిచ్చి సన్మానించారు.

క్వీన్ మేరీస్ హయ్యర్ సెకండరీస్కూలు విద్యార్థినుల సారస్వత సంఘం తరపున సన్మాన పత్రం యిచ్చారు.

జిల్లా విద్యాశాఖాధికారి, అకెళ్ళ గోపాలరావుగారి వందన సమర్పణతో సభ ముగిసింది. (వి.వి.)

# కాంగ్రెస్ ఓటమికై అన్ని ప్రతిపక్షాలు ఒకే అభ్యర్థిని వుంచాలి

## గుంటూరు బహిరంగ సభలో ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ బద్రీవిశాల్ పిట్టి సూచన

గుంటూరు, ఆగస్టు 4

ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కో పార్టీ బలంగా వున్నప్పటికీ దేశం మొత్తంగా ప్రతిపక్షాలలో ఏకైక పార్టీ ఏదీలేదనీ, ప్రతిపక్షాలు అన్నీకలిసి ఒక రకమైన ఒప్పందానికి వచ్చి, అన్ని ప్రతిపక్షాలనుండి సంయుక్తంగా ఒక ప్రతినిధినిమాత్రమే కాంగ్రెసును ఓడించుటకు పోటీ చేయునట్లు అంగీకారానికి రావాలని, అట్లే పార్లమెంటు, అసెంబ్లీలకు బయట ప్రజలు సత్యాగ్రహాలు, బంద్ కార్యక్రమాలు నిర్వహించాలని సంయుక్త సోషలిస్టుపార్టీ కేంద్ర పార్లమెంటరీ బోర్డు సభ్యులు శ్రీబద్రీవిశాల్ పిట్టిగారు గుంటూరు బహిరంగసభలో వివరించారు.

సంయుక్త సోషలిస్టు పార్టీ కేంద్ర పార్లమెంటరీ బోర్డు సభ్యులూ, హైదరాబాద్ ఇండ్ పుత్రుడు నాయకులూ అయిన శ్రీ బద్రీ విశాల్ పిట్టి గుంటూరు పట్టణానికి విచ్చేసిన సందర్భంలో మొన్న సాయంత్రం సెంట్రల్ ట్యూటోరియల్ కాలేజి ఆవరణలో పత్రికా ప్రతినిధుల సమావేశములో మాట్లాడారు.

ద్రవిడ కజగం నాయకులు శ్రీరామస్వామి నాయకర్ రామని పేరు పెట్టుకొని రామాయణాన్ని తిరుగుతున్నట్లూ, కాంగ్రెస్ నాయకులు సోషలిజం పేరుతో సోషలిజానికి తీరని అపచారం చేస్తున్నారని చెప్పారు.

### ఆంధ్ర, హైద్రాబాద్‌ల బంద్

ధరల పెరుగుదల, నిత్య జీవితావసర వస్తువుల కొరత, కరువును నివారించుటలో ప్రభుత్వం ఘోరమైన వైఫల్యాన్ని పొందినదని. ప్రజల్లో చైతన్యం కలిగించుటకు "బంద్" కార్యక్రమం తలపెట్టినట్లు చెబుతూ హైదరాబాద్, ఆంధ్ర "బంద్" కార్యక్రమాన్ని కలిసి ఏకంగా నిర్వహించుటకుగల అవకాశాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. రానున్న ఎన్నికలలో సంయుక్త సోషలిస్టుపార్టీ 276 అసెంబ్లీ స్థానాలకు, 7 పార్లమెంటరీ స్థానాలకు పోటీ చేయనున్నట్లు పత్రికలవారికి చెప్పారు.

ఆ తరువాత 6 గంటలకు ఇండియన్ చేంబర్ ఆఫ్ కామర్సు బిల్డింగ్ హాలులో జరిగిన సమావేశమునకు శ్రీ తుర్లపాటి సత్యనారాయణగారు అధ్యక్షత వహించారు. అధ్యక్షులు శ్రీ యం. పాపిరెడ్డి గారు స్వాగతం పలికారు. అనంతరం సేసీటి విందు జరిగింది.

రాష్ట్ర సంయుక్త సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ తుమ్మల చౌదరిగారు మాట్లాడుతూ దేశంలోనూ, నిస్పృహలలోమునిగివున్నదని, వివిధ రాజకీయపార్టీలు ఈ పరిస్థితులలోఏమి చేబుతెబుతున్నారో తెలుసుకొనవలసిన గుడు తరబాధ్యత ప్రజలపై వున్నదంటూ, కాంగ్రెసు 18 సంవత్సరాలుగా రకరకాల విధానాల ద్వారా, భేషోపాయంతో, ఓట్లు కొనడం. కాంగ్రెసుకు తప్ప ఓటు చేయుటకు వీలులేని పరిస్థితుల్ని సృష్టించడం మున్నగు విధానాల ద్వారా అధికారాన్ని కొనసాగిస్తున్నదనీ, అతిచిన్న తప్పు జరిగినప్పటికీ లాఠీ ఛార్జీలు, కాల్పులు చేస్తున్నదని. దేశద్రోహులనీ, అవినీతికి ఎవరూ, ఏ పార్టీ ఒకిగట్టినంత కాంగ్రెసుపార్టీ ఒకిగట్టిందనీ ప్రతిపక్షాలను ప్రజలను అణచుటకు ఈ దద్దాలు, అధికారాలు చాలవు, క్రొత్తపద్ధాలను సృష్టిస్తున్నదని చెబుతూ అందుకు ప్రత్యేకంగా మన రాయలసీమ, మరో ఐదురాష్ట్రాలలో యత్నాలు ప్రారంభమైనవని చెప్పారు.

శ్రీ బద్రీవిశాల్‌పిట్టీ తమ ప్రసంగాన్ని హిందీలో ప్రారంభించి, పలువురు సన్నులు కోరిన మీదట ఇంగ్లీషులో కొనసాగించారు.

మనకు స్వాతంత్ర్యము నిచ్చినప్పటికీ విదేశ భావలోలత్వ దేశభాషలో మాట్లాడితే అర్థంకాని దుస్థితిలో ప్రజల్ని, దేశాన్ని కాంగ్రెసు పాలకులు వుంచారని చెప్పారు.

### త్యాగయుగం గతించి భోగయుగం దాపురించింది

1945 వ సంవత్సరం వరకు దేశం త్యాగంతో నిండి వున్నదని స్వాతంత్ర్య సముపార్జనకు ప్రజలలోని అన్ని వర్గాల నుండి అనంతమైన త్యాగాలు చేసిన స్వాతంత్ర్య వీరులు ఉద్భవించారని, ఆరోజులు నేడు గతించాయని, నిన్నటి త్యాగులు నేడు భోగులుగామారి స్వప్నుల లాంటులై దేశాన్ని, ప్రజల్ని తన్నితికి గురి చేశారని చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాలలో వద్రాసి వద్ద నుండి మంత్రుల వరకూ అవినీతి. అంత గొందితనం అంతస్తుల వారీగా పెరిగిపోయిందని సోదాహరణంగా వివరించారు.

దేశంలోవున్న పరిస్థితులను వివరిస్తూ, ఏ కొందెం యోచనగల మానవుడైనా దేశం అన్నివిధాలా దిగజారిపోయిందని అర్థపడుతుందని అన్నారు. దేశమంతటా అశాంతి, కరువులు విలిస్తే పలువురున్నవని, ప్రజలను కార్యోన్ముఖులను చేసి, పోరాటపటిమను కలిగించలేకపోతున్నవని. సామాన్యరాజకీయంగా పక్రించిన తమ అస్పష్టమే అని వీటన్నిటికి కారణం, తలపోస్తున్నారని ఆయనచెప్పారు. దేశం ఈ విధంగా పతనమగుటకు మరొక కారణం దేశాన్ని గురించిగాని, పరిస్థితులను గురించి గాని ప్రజలు అలక్ష్యంలో పట్టీ పట్టనట్లు వుండుటయేనని శ్రీ బద్రీవిశాల్‌పిట్టీ చెప్పారు.

### చరిత్ర నిందిస్తుంది

దేశాన్ని ఆలక్ష్యంచేసి భావితరాలు వేలెత్తి చూపునట్లు మనం ప్రవర్తించవద్దనీ అలక్ష్యానికి, అలసటకు స్వస్తిచెప్పి, దేశ పునర్ నిర్మాణమునకు, నవయుగ ప్రారంభమునకు నిర్దేశితైన ప్రజలు మార్గదర్శకత్వం వహించవలసి హెచ్చరించారు.

తరువాత కొందరు సభికులు అడిగిన ప్రశ్నలకు శ్రీ బద్రీవిశాల్‌పిట్టీ సమాధానం చెబుతూ, ప్రస్తుతం కాంగ్రెసును ఓడించుటయే ప్రథమ కర్తవ్యమనీ, అందుకు ప్రతిపక్షాలు అన్నీ కలిసి ఆంగీకృత కార్యక్రమముతో ఒకే అభ్యర్థి పోటీ చేయునట్లు ఎన్నికల సర్దుబాటు చేసుకోవాలని, ఇప్పుడున్న పరిస్థితిలో ఎన్నికల సర్దుబాట్లు మినహా పార్టీలను రద్దుచేసి ఒకే పార్టీగా రూపొందుట అసాధ్యమని చెప్పారు.

# వ్యవసాయరంగం

# ఎక్కువదిగుబడినిచ్చే సంకర మొక్కజొన్న

ఎన్నో రకాల సంకర మొక్కజొన్న రకాలున్నాయి. వాటిలో ఆంధ్రదేశానికి అనువైనవి దక్కన్ సంకర మొక్కజొన్న, 'గంగా' సంకర మొక్కజొన్న. ఇవి మామూలు మొక్కజొన్న రకాలకన్న 76% నుండి 145 శాతం దాకా అధిక దిగుబడులు నిస్తాయి. దక్కన్ సంకర మొక్కజొన్న 31 % అధికంగా పశుగ్రాసాన్నిస్తుంది.

నాలుగవ పంచవర్ష ప్రణాళికా కాలంలో మన దేశంలో 40 లక్షల ఎకరాలలో సంకర మొక్కజొన్న పండింతబడుతుంది. 1966-67లో ఈ పైరు 8.6 లక్షల ఎకరాలలో పండింపబడుతుంది. ఆంధ్ర రాష్ట్రంలో 1966-67 ఖరీఫ్ లో 15,000 ఎకరాలలో సంకర మొక్కజొన్న ఎరు చేస్తారు.

కనుక ఆంధ్రదేశంలోని రైతులు 'దక్కన్' లేదా 'గంగా' సంకర మొక్కజొన్న రకాలలో ఒక దానిని ఎన్నుకుని క్రింది పద్ధతుల ప్రకారం సాగుచేసి అధిక దిగుబడులను పొందగలరు.

సంకర మొక్కజొన్నను గరువు నేలలలో పండింప వచ్చును. ఆ నేలల నుండి నీవు వడిసి పోగలగి వుండాలి. చవుడు నేలలు ఈ పైరుకు పనికిరావు.

### పొలాన్ని సిద్ధం చేయడం

పొలాన్ని ఆరంగుళాల లోతున ఇనుప నెక్కు నాగలితో దున్నండి. పొలం చక్కటి పదునుకు వచ్చి చదునుగా తుక్కుగా వచ్చేటట్టు దున్నండి. ఆఖరి దున్నకానికిముందు ఎకరాకు 5 టన్నుల (పది బండ్ల) పశువుల పెంట వేసి కలియదున్నండి.

### విత్తడం

మీ ప్రాంతానికి తగిన సంకర మొక్కజొన్న రకాన్ని మీ దగ్గర వ్యవసాయ అధికారి సంప్రదించి ఎన్నుకోండి. సరిపైన చేయబడిన విత్తనాలనే కొనండి. ఎట్టి పరిస్థితులలోనూ మీరు పండించిన గింజలను విత్తనాలుగా వాడకూడదు. పెంచబడిన ప్రతిపారి విత్తనాలను సరిపైన చేయబడిన తత్ఫలితాలు నుండే కొని పత్తండి.

ఎకరాకు 6-8 కిలోల విత్తనాలు సరిపోతాయి.

మీదుబోడ్డు విత్తనాలను ఇవి వరకే నుండు పట్టించి వుపయోగపోతే-కిలో విత్తనాలకు 2.5 గ్రాముల ఆర్గానో మెర్క్యురియల్ కాంపౌండు పొడ్డును ఒక కుండలో పోసి విత్తనాలను కలపండి. ఇట్లా చేస్తే అంకురించే ముందుగా విత్తనాలు కుళ్ళిపోవు.

ఖరీఫ్‌కయితే మే, జూన్‌లలో రబీకయితే అక్టోబర్ - జనవరి మధ్యగా నివిత్తండి.

ఎకరాకు 20,000 కన్న ఎక్కువ మొక్కలుండరాదు.

ఇందునిమిత్తం. మధ్య దూరం 24 అంగుళాలు వున్న వరుసలలో 12 అంగుళాల కొకమొక్క చొప్పున వుండాలి. లేదా 30 అంగుళాల దూరంగల వరుసలలో పదేసి అంగుళాల కొక మొక్క చొప్పునగాని, 36 అంగుళాల ఎడమున్న వరుసలలో ఎనిమిదేసి అంగుళాలకొక మొక్కకాని వుండాలి.

1½ అంగుళాలకన్న ఎక్కువ లోతున కాకుండా గొర్రుతోగాని' చేత్తోగాని నాగటి చాలున విత్తనాలు విత్తండి.

### రసాయనిక ఎరువులు

మీ పైరు అధికమైన దిగుబడి నివ్వాలంటే ఎకరాకు 33 కిలోల నత్రజని, 24 కిలోల భాస్వరామ్లము 20 కిలోల పొటాషూ వేయండి. మీ పొలం మట్టిని పరీక్షించి వుంటే ఆ ఫలితాలననుసరించి ఎరువులు మోతాదులు నిర్ణయించండి.

విత్తనాలు విత్తేసమయానికే, నత్రజని ఎరువులో మూడవ వంతూ, పాస్పేటు ఎరువు మొత్తమూ, పొటాష్ ఎరువు మొత్తమూ వేయండి. విత్తనాలకు రెండు మూడంగుళాల దిగువ, విత్తనాల వరుసకు మూడంగుళాలు ఎడంగా ఎరువులు వేయండి.

విత్తిన ఒక నెల తర్వాత మూడవవంతు నత్రజని ఎరువు వేయండి. మిగిలిన మూడవవంతు నత్రజని ఎరువు విత్తిన రెండు నెలల తర్వాత, అనగా కంచె ఏర్పడతోతుండగా వేయండి.

మీ ప్రాంతంలో గనుక అధికవర్షాలు పడేటట్లయితే-నత్రజని ఎరువులో సగం విత్తేటప్పుడు మిగతా సగంఇంకొక నెల తర్వాత వేయండి.

### అంతర కృషి

విత్తిన 15 రోజులకు గుంటకతోలి కలుపు తీయండి. 2 వ సారి 3 వ సారి నత్రజని ఎరువు వేయడానికి ముందుగా కలుపుమొక్కలు పెకలించండి. భారీవర్షాలు రానున్నాయని తెలిస్తే రెండవసారి రసాయనిక ఎరువులు వేశాక కుదుళ్ళ దగ్గర మట్టిత్రవ్వి ఎగదోయండి. యింపువలన వేసిన రసాయనిక ఎరువులు వాననీటితో కొట్టుకొని పోవు. పొలంలో ఎక్కువగావున్ననీరు వడిసి పోవడానికి వీలు ఏర్పడుతుంది.

నీరులేక ఆకులు చుట్టుకొని పోకుండా చూడండి. తగు సమయంలో నీరు పెట్టండి. పూతసమయంలో పైరు వడలిపోతే మీ పైరు దిగుబడి తగ్గిపోగలదు. వాననీరు పొలాలలో నిలవనీయ ప్రయత్నమే. కనుక ఆ నీటిని బయటికి తీసివేయండి.

### సస్య రక్షణ

క్రమం తప్పకుండా సస్యరక్షణ తర్యలు తీసుకోండి.

1. బరిబ్బపు గులకుండి మిడతల నుండి పైరును కాపాడేందుకై విత్తనాలు మొలకెత్తిన 10-15 రోజుల తర్వాత-ఎకరా పైరు మీద 4 కిలోల చొప్పున 5 శాతం బి. హెచ్. సి. పొడి వల్లండి.

2. విత్తనాలు మొలకెత్తిన మూడవ లేక నాల్గవ వారంలో 20 గ్యాలన్ల నీటిలో 240 సి. సి ల 20 శాతం ఎండ్రిన్ లేదా బి. హెచ్. సి. ఎమల్షన్ కలిపి వల్లితే కాండం తొలిచే పురుగు బెడద వుండదు.

3. కాండంతొలిచే పురుగు నివారణకై-విత్తనాలు మొలకెత్తిన ఆరువారాల తర్వాత 40 గ్యాలన్ల నీటిలో 530 సి. సి. ల 20శాతం ఎండ్రిన్ లేక బి. హెచ్. సి. ఎమల్షన్ కలిపి వల్లండి.

4. రెండు వారాల తర్వాత 60 గ్యాలన్ల నీటిలో 1440 సి. సి. ల 20 శాతం ఎండ్రిన్ కలిపి వల్లితే కాండం తొలిచే పురుగు నుండి మీ పైరుకు రక్షణ కలుగుతుంది.

5. బరిబ్బె పురుగుల నరికట్టడానికై-పైరు పూతకు రాగానే ఎకరాకు 9 కిలోల చొప్పున 5 శాతం మెలాథియాన్ పొడి వల్లండి.

పై పద్ధతులలో ఏదయిన మార్పులు అవసరమయితేనే మీ గ్రామ సేవకునుగాని స్థానిక వ్యవసాయాధికారినిగాని సంప్రదించి ఆ విధంగా సాగు చేయండి. అత్యధికమైన మొక్కజొన్న దిగుబడులను సాధించండి.

[ఎఫ్. బి. యు]

# విత్తిన సమయంబట్టి పసుపు దిగుబడి

పసుపు నాటిన సమయాసమయాలనుబట్టి ఆ పైరు ఎక్కువగా గాని, తక్కువగా గాని లభిస్తుంది. ముఖ్యంగా ప్రధాన దుంపలను నిండుగానున్న వాటిని గమక విత్తనంకొరకు వాడినట్లయితే నాటిన సమయాన్నిబట్టి దిగుబడి లభిస్తుందనేది కూడా తేలింది.

ఆంధ్రప్రదేశ్‌లో పెదపారం గుంటూరు టెక్నాలోగల పసుపు పరిశోధన కేంద్రంలో యీ విషయంలో జరిపిన పరిశోధనల మూలంగా నిండుగానున్న ప్రధాన చిలప దుంపలను జూలై మాసపు మొదటి వారంలో నాటుట ఉత్తమంగా పుంటుందని తెలియవస్తున్నది. ఆ తరువాత రెండు వారాలు ఆలస్యంగా నాటినప్పటికీ దిగుబడి చాలవరకు తగ్గిపోతున్నట్లు తేలింది.

అయితే తల్లిదుంపలను గడ్డక రెండేసి ముక్కలుగా రోసి వాటిని విత్తనంగా ఉపయోగించినట్లయితే జూలై మొదటివారంలోపల ఎరువు నాటిన పరవలేదు.

ఇక జూలై మొదటివారంలోనే ప్రధాన దుంపలను, అలాగే తల్లిదుంపల ముక్కలను నాటినప్పుడు రెండింటి సమయంలోనూ దిగుబడులు అధికంగా లభించాయి.

# భూమి పగులువల్ల కొమ్మూరుప్రాంతంలో ఏర్పడిన భయానకస్థితి

## భూగర్భశాస్త్రజ్ఞులచే పరిశోధింపజేయాలని శాసనసభ్యుల, ప్రజానాయకుల ప్రకటన

గుంటూరు, ఆగస్టు 4

గుంటూరుజిల్లా కొమ్మూరు, పెదనందిపాడు ప్రాంతంలో భూమిపగులు మూలంగా ప్రజలకు యేర్పడిన భయానకి పరిస్థితిని ప్రభుత్వం భూగర్భ పరిశోధకుల ద్వారా పరిశోధింపజేసి, నివారించాలని కోరుతూ ఇద్దరు శాసన సభ్యులతోసహా ఆ ప్రాంతప్రజా నాయక

# రేడియో

ఆదివారం — ఆగస్టు 7
శక 1888 ★ శ్రావణ 16

## విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం, సుప్రభాతం, ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని; 6.40 ఆం. వా; 6.45 సూక్తిముక్తావళి; 6.50 బజారు రరలు; 7.00 తె. వా; 7.15 సంగీత శిక్షణ - సీనియర్లకు; 7.30 'అమరవాణి'; 8.00 ఆం. వా; 8.15 హిం. వా; 8.30 బొమ్మరిల్లు; 9.15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 ఉప్పలపాటి లక్ష్మీనారాయణ; 1.00 హైద. రిలే; 1.30 ఆం. వా; 1.40 హిం. వా; 1.50 2.00 ప్రసార సమాప్తి.

3.00 హైద్రాబాద్ వలె; 4. సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 సతీ తులసి - హరికథా కాలక్షేపం; 6.00 ఆం. వా; 6.05 వాద్యబృందం; 6.15 ప్రాం. వా; 6.25 ముఖ్య ప్రకటనలు; 6.30 పంట సీమలు; 7.00 తె. వా; 7.15 దీక్ష; 7.30 సరస వినోదిని; 7.45 మన సంస్కృతి ప్రవంతి - ప్రసంగం; 7.50 రవీంద్రుని నర్తకోముఖ ప్రతిభ - ప్రసంగం; 8.00 చిత్రతరంగిణి; 8.15 హిందీలో కార్యక్రమం; 8.30 ఉప్పలపాటి లక్ష్మీనారాయణ; 9.00 ఆం. వా; 9.15 వార్తలు; 9.20 విరామసంగీతము; 9.30 ఢిల్లీ నుండి రిలే; 9.45 వీణ; 10.30 ఆం. వా; 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

## హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం, కార్యక్రమ వివరణ; 6.10 భక్తిరంజని; 6.40 ఆం. వా; 6.45 సూక్తిముక్తావళి; 6.50 వాద్యగోష్ఠి; 7.00 తె. వా; 7.15 సంగీత శిక్షణ; 7.30 ఆకాశవాణి; 8.00 ఆం. వా; 8.15 హిం. వా; 8.30 సంగీతామృతం; 9.30 వాతావరణ సూచన; 10.00 మరాఠీ శ్రోతలకు; 10.30 కన్నడ; శ్రోతలకు; 11.00 ప్రసార సమాప్తి.

12.30 బచ్చో కేలిదీ; 1.00 రంగవల్లి 1.30 ఆం. వా; 1.40 చిత్ర పట్టే; 1.50 తె. వా; 2.00 వాతావరణ సూచన; 2.10 ఉ. వా; 2.20 బాలవినోదం; 3.00 పాంచవనవనం - రేడియో సంక్షిప్త శబ్ద చిత్రం; 4.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 విజయవాడ వలె; 6.00 ఆం. వా; 6.05 ప్రాం. వా - ఉర్దూ; (హైద్రాబాద్, కడపలు మాత్రమే) 6.15 ప్రాం. వా; 6.25 వ్రస్తుతాంశం; 6.30 వ్యావసాయిక విషయాలు; 7.00 తె. వా; 7.15 రామనాథం సంగీతం - సీరియల్ రూపకం; 7.30 వి. రిలే; 7.45 గీతాంజలి. వద్యపఠనము; 7.55 విరామ సంగీతం; 8.00 ఆంగ్లం; 8.15 ఈ మాసపు పాట; 8.20 నగరశ్రోతలకు; 8.30 చిత్ర సీమ; 9.00 ఆం. వా; 9.15 ఉ. వా; 9.30 ఉర్దూ ప్రసంగం; 9.40 ఉత్తరాలకు జవాబులు - ఉర్దూ; 9.45 సుజ - నాటిక; 10.15 సుబ్బన్న సంగీత్; 10.35 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

## హైద్రాబాద్ - (బి)

## కడప

333.3 మీ. (900 కిలో సై.)

సాయంత్రం 5.30 నుండి రాత్రి 10.35 వరకు శనివారములు మాత్రము
(సాయి 5.30 నుండి రాత్రి 11.05 వరకు)

## విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సాయి 5.30 నుండి రాత్రి 9.30 వరకు

---

89.42 మీ. (3355 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]

ఉదయం: 6.00 హైద్రా.ఎ.వలె; 7.45 సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8.00 హైద్రా. ఎ. వలె; 9.00 సమాప్తి.

42.02 మీ. (7140 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]

మధ్యాహ్నం: 12.30 హైద్రా.ఎ.వలె; 1.00 హైద్రా. ఎ. వలె; 2.10 వాద్యసంగీతం; 2.20 హైద్రా. ఎ. వలె; 4.00 ప్రసార సమాప్తి.

60.12 మీ. (4990 కిలో సై.)

సాయంత్రం: 5.30 హైద్రా. ఎ. వలె; 7.00 తె.వా; 7.15 హైద్రా.ఎ.వలె; 9.15 వార్తలు; 9.20 విరామసంగీతం; 9.30 ఆంగ్లం; 9.45 విజయవాడ వలె; 10.30 హైద్రా. ఎ. వలె; 10.35 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

## మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై)

ఉదయం: 6.00 వందేమాతరం, మంగళ గానం; 7.00 తె.వా; (193.3 మీటర్లపైగూడా) 7.15 మెల్లికై; 7.30 సుప్రభాతగీతం; 8.45 అనువిమువు; 9.30 కథారంగం; 10.00 హెచ్చరిక; 10.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నము: 11.55 ప్రాంతీయ వార్తలు; 1.00 పాశ్చాత్య సంగీతం; 1.30 ఆం. వా; 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 అఖిల భారత నాటక కార్యక్రమం - తుగ్లక్ 2 వ భాగం; 3.00 ప్రసార సమాప్తి.

(5.30 నుండి 6.40 వరకు 60.98 మీ. పైగూడా)

సాయంత్రం: 5.30 పాశ్చాత్య సంగీతం. 6.00 ఆం.వా; 6.05 ప్రాంతీయ శెయిదిగళ్; (193.3 మీటర్లపైగూడా) 6.20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు; 6.40 సీలా నటరాజన్; 7.00 తె. వా; 7.15 వాద్యసంగీతము; 7.30 గీతమాలిక; 8.00 అంగ్లము; 8.30 ఇతర ప్రాంత సంగీతం; 8.45 వాద్య సంగీతం; 9.00 ఆం. వా; 9.15 వార్తలు; 9.20 విరామ సంగీతం; 9.30 పాశ్చాత్య సంగీతం; 10.30 ఆం. వా; 11.05 వాతావరణ సూచన - జన గణ మన - సమాప్తి.

---

దివితాలూకాలో

# మురుగు కాల్వల సర్వే, త్రవ్వకాలకు మాస్టర్ ప్లాన్

## అవసరమని కృష్ణాజిల్లా కలెక్టర్‌కు రైతు సంఘ నాయకుల మెమొరాండం

బందరు, ఆగస్టు 4

కృష్ణాజిల్లా దివి తాలూకా సముద్రతీర ప్రాంతమైనందు నను, ఇతర తాలూకాల మురుగును ఈ తాలూకా మురుగు కాల్వలు సముద్రమునకు చేర్చవలసివున్నందున, పంటలు పాడవకుండేందుకుగాను ఈ మురుగు కాల్వలను సర్వే చేయుటకు, త్రవ్వుటకు ఒక మాస్టర్ ప్లాన్ అవసరమని విజ్ఞప్తి చేస్తూ కృష్ణాజిల్లా కలెక్టర్‌కు జిల్లా రైతుసంఘ నాయకులు శ్రీ చంద్రరామలింగయ్య, దివి తాలూకా రైతుసంఘ నాయకులు శ్రీ కంఠంనేని అచ్యుతరామయ్య, శ్రీ మాలెంపాటి బాలభాస్కరరావుగార్లు, మరి కొందరు రైతులు కలిసి ఒక మెమొరాండం అందజేశారు.

జూలై [illegible] రోజున యీమెమొరాండాన్ని కృష్ణాసర్కిల్‌సూప[illegible]డెంటు యింజనీయరు కృష్ణాజిల్లా [illegible] సంఘ కార్యదర్శి శ్రీ చంద్రరామలింగయ్య, దివితాలూకా రైతుసంఘ నాయకులు కంఠంనేని అచ్యుతరామయ్య మాలెంపాటి బాలభాస్కరరావుగార్లు మరికొంత మంది రైతులు పులిగడ్డలో కలిసికొని యిచ్చినారు.

ఆ మెమొరాండంలో యింకా యిలా వుంది:

"ఈ సంవత్సరం వర్షాలు లేక సాగులు ఆలస్యంగా అయ్యాయి. యింకా కొన్ని భూములు పూత్కు లేదు. జూలై 21 నుండి కురిసిన అధిక వర్షాల వల్ల పూచిన పొలాలు మునిగిపోయాయి. నారుమళ్ళు కూడా మునిగి నష్టమై పోయాయి. ఇక మరల పూచ్చే అవకాశం లేదు. ఇదివరకు ఎప్పుడూ ముదుగుకు గురికాని గ్రామాలు కూడా యీ సంవత్సరం ముదుగువాత పడ్డవి.

### ముదుగు పోక పంట పొలాలకు దెబ్బ

ఈ తాలూకాలో ముఖ్యమైన ముదుగు కాల్వలు ఆయనంపూడి కాల్వ, గుండేరు, మంగళవాని చింకి, రత్నకోడు, భీమనది, గంజికాల్వ, చిల్లలవాగు, బంకిరేవుకోడు, గూరకోడు, మేకల దొంక, యీదులకర్ర, మెరకనపల్లి కాల్వ మొదలుగా గల చిన్న ముదుగు కాల్వలు వున్నాయి. దుందేరుకు చర్లపల్లి పగుడు ప్యాక్టరీవారు, లక్ష్మీపురంవద్ద, చిల్లలవాగుకు వక్కలంగడ్డ వద్ద ఫిల్లపరిసెలలో అడ్డుకట్టలువేసి పంటకాల్వల నుండి నీరు మళ్ళించి ఫ్యాక్టరీకి ఉపయోగించుచున్నారు. కాని తరువాత ఆ కట్టలు తెగకొట్టలేదు. అలాగే గుండేరుకు దిగువన చిన్నాపురంవద్ద ఆ గ్రామస్తులు కట్టలువేసి ఆ కట్టలు కూడా తెగకొట్టలేదు. ఇందువలన ముఖ్యమైన ముదుగు కాల్వలు ముదుగులాగక వంట పొలాలు మునిగిపోయాయి. మంగళాపురం, హజేరు, లంకపల్లి, పూషడం, ఎండకుదురు గ్రామాలనుండి బందరు వరకు సముద్రంలాగావుంది. ఎక్కడా మనగనని నేల కన్పించడంలేదు. తతిమ్మా ప్రతి గ్రామంలోనూ ఎంతోకొంత ముదుగుకు నష్టవడని గ్రామంలేదు. తాలూకా మొత్తంమీద వేల ఎకరాలు ముదుగునష్టానికి గురయ్యాయి.

మెరక గ్రామాలైన నిమ్మగడ్డ, వెలివోలు, వక్కలంగడ్డ, చిట్టూరు, రావివారిపాలెం మెరకనపల్లి వగైరా గ్రామాలలో కూడా పరిచేలు మునిగిపోయాయి. కొన్ని గ్రామాలకు ముదుగుపోయే వసతులు కన్పించలేదు. పిల్ల ముదుగు కాల్వలువున్న గ్రామాలు కూడా ఆ ముదుగు కాల్వలప్రక్క రైతులు ఆక్రమించి సాగుచేయుటవలన, మరమ్మతులు, లేక పూడిపోవుటవలన పంటచేలు మునిగిపోయాయి.

ఈ తాలూకా దెసుకుపీరియా అగుటవలన కాల్వలకు నీరు ఏప్రియల్ నెలాఖరు వరకు వస్తూంది. అందువలన మరమ్మతులు చేయటానికి మే నెల మాత్రమే వుంది. ఆ నెలా రైతులకు పనిరోజులు. కూలీల వత్తిడివల్ల కూలీలుదొరకరు. కూలిరేట్లుకూడా హెచ్చుగా వుంటాయి. పి.డబ్ల్యు.డి.వారి రేట్లు తక్కువ. ఆ రేట్లకు కూలీలు పనిచెయ్యరు, కంట్రాక్టర్లు హెచ్చు రేటు అరిగితే, డిపార్టుమెంటు ఇవ్వటంలేదు. అందువలన ముదుగు కాల్వలకు మరమ్మతులు జరుగక రైతులు నష్టపోతున్నారు.

### ఏటా పది శాతం పంట నష్టం

ఈ తాలూకాలో ముదుగువల్ల ప్రతి సంవత్సరం నూటికి 10 వంతుల పంట నష్టపోతూంది, దీనిని అరికట్టుటకు పి. డబ్ల్యు. డి. వారు ఈ క్రింది పద్ధతులు తీసుకోవాలి. ప్లానుప్రకారం ముదుగు పనులు అభివృద్ధి చేయుటంతా ముదుగు కాల్వల అభివృద్ధికి కేటాయించిన మొత్తాలు ఎక్కువతో ఒకచోట, ఎలాగోటొకలాగు ఖర్చుపెట్టడం తప్పదయ్యెగ.

1. ఈ తాలూకా సముద్రతీరస్థ ప్రాంత ముయినందున ఏజయవాడ, గన్నవరం, గుడివాడ, బందరు తాలూకాలలోని పెద్ద ప్రాంతాలు ముదుగుకు ఈ తాలూకా గుండా ప్రవహించి ముదుగు కాల్వలుసముద్రమునకు చేర్చవలసి యున్నందుకు ఈ తాలూకాలో పెద్ద ప్రాంతాలు ప్రతి సంవత్సరం ముదుగునీటివల్ల మునిగిపోతున్నవి. అందువల్ల ఈ తాలూకానుండా ప్రవహించే అన్ని నిన్న, పెద్ద ముదుగు కాల్వలను సర్వే చేయింది ఈ కాల్వలను తవ్వుటకు ఒక గేజర్ ట్రాప్ మెటింగులో పరిష్కరించి [illegible]

మాస్టరుప్లాను తయారు చేయవలయును.

### గూడేరు కాల్వ పని ప్రారంభించాలి

2. విజయవాడ, గన్నవరం, దివి, బందరు తాలూకాల గుండా ప్రవహిస్తూ, కృష్ణా సెంట్రల్, యీస్టర్న్ డెల్టాలలో ప్రధానమైన ముదుగు కాల్వలలో ఒకటి గుండేరు, దీని ప్రాధాన్యత గుర్తించి గతంలో సమగ్రమైన సర్వే జరిపి సుమారు 25 లక్షల రూపాయలకు పి. డబ్ల్యు. డి. వారు ఎస్టిమేటు తయారుచేసి యున్నారు. కాని యీ మొత్తం ఇంతవరకు ఖర్చు చేయబడలేదు. గుండేరు సముద్రంలో కలియుచోట లోతు చేయించుటకు డ్రెజ్జింగు అవసరమని చెప్పబడుతున్నది. గనుక ఈ సంవత్సరం గుండేరు లోతు, వెడల్పు చేసి, కట్టలు వేయుట తయారు అయిన పూర్తి పథకము అమలు చేయుట యీ తాలూకాలో ముదుగు నివారణకు తీసుకొనబడవలసిన చర్యలో ప్రాథమికమైనట్టి, ప్రధానమైనట్టి చర్య అయియున్నది.

3. స్పెషల్ స్టాఫ్‌నుపేని పరిశీలన జరిపించి ముదుగు వసతులు లేని గ్రామాలకు ముదుగు వసతులు కల్పించాలి. ముదుగు వసతులువున్న గ్రామాలలో ముదుగు కాల్వలకు సర్వేరాళ్ళు పాతించి ఆక్రమణలు విడగొట్టించి ఎక్స్టెంషను చేయించి పనులుపూర్తి చేయించాలి. ఎస్టిమేట్లు తయారు చేయించి మరమ్మతులు చేయించాలి. అవసరమైన చోట్ల కంచర్లపై ఎక్స్టెంషను చేయించి పనులు పూర్తిచేయించాలి.

4. ముదుగు కాల్వలకు అడ్డకట్టలు వేయడానికి పర్మిషన్ ఇవ్వరాదు. పర్మిషన్ లేకుండా వేసినచోట తగుచర్య తీసుకొనవలయును.

5. మట్టి పనిలేకు పెంచాలి. వాస్తవమైన రేట్లకు దగ్గరగావుండాలి. లేకపోతే పని జరుగకుండానైనా పోతుంది. లేకపోతే పనిలో దగా అయినా చేస్తారు.

6. ఈ తాలూకా రెండవ పంటకు నీరు పచ్చే ప్రాంతం గనుక ప్రతి సంవత్సరం కొన్ని కాల్వలకు రెండవ పంటకు నీరు ఇవ్వకుండా ఆపి, ఆ ఏరియాలో ముదుగుకాల్వల మరమ్మతులు, పంటకాల్వ మరమ్మతులు చేయించిట్లయితే: మొత్తం తాలూకాలో పనులన్ని రెండు మూడు సంవత్సరాలలో పూర్తి చేయించవచ్చు.

### ఎరువుల సరఫరా

7. ముదుగునీటికి గురియైన భూములకు నత్రజని ఎరువులు (అమోనియా, ఫాస్ఫేటు సి. ఏ, ఎస్. ఎస్. ఎస్.) ఎకరము ఒకటికి ఒకటిస్తా అవసరం. అందువల్ల ముదుగు నీటికి గురియైన గ్రామాలలోని భూములకు తక్షణమే రసాయనిక ఎరువులు స్పెషల్‌కోటా వేసి సప్లయి చేయవలయును.

8. ముదుగునీటికి గురిఅయిన భూములలో తిరిగి వరి నాటుటకు, ఎరువులు కొనుక్కొనుటకు యకరమునకు నూరు రూపాయలు చొప్పున రొక్కరూపములో తక్కావీరు రాలు ఇప్పించవలసినదిగా కోరుచున్నాము."

### సూపరింటెండింగు ఇంజనీరు సమాధానం

తమ జాబితాలోవున్న చిన్నముదుగుకాల్వల ఆక్రమణలు తొలగించడానికి, మరమ్మతు చేయడానికి కృషిచేస్తామని, తమ జాబితాలో లేనివాటిని ప్రభుత్వానికి ప్రాసి జాబితాలో చేర్చుకుంటామని సూపరింటెండింగ్ ఇంజనీర్ చెప్పారు. గుండేరు మరమ్మత్తుకు డ్రెజ్జరు కావాలని, బందరు పోర్టులోవున్న డ్రెజ్జరువారిని వస్తే తరువాత యిస్తానన్నారని అవి వచ్చిన తరువాత పని ప్రారంభిస్తామని చెప్పారు. గుండేరులో త్రవ్వకం పని కూడా ప్రారంభిస్తామని చెప్పారు.

త్రవ్వకం రేట్లు పెంచే విషయం ఆలోచిస్తామన్నారు. ప్రతి సంవత్సరం కొంత ఏరియాను రెండవ పంటకు నీరివ్వకుండా వుంచే పంటకాల్వలు, ముదుగు కాల్వలు మరమ్మతులు చేయడం సాధ్యమవుతుందని, అలా అయితే చేద్దామనుకుంటే రైతాంగము కలవటంలేకపోతే రైతాంగం కలిసివస్తే అలా చేస్తామన్నారు.

మరల యీ మెమొరాండం కాపీని, ప్రత్యేక ముదుగు సమస్యలమీద వేరే మెమొరాండాలను శ్రీ చంద్రరామలింగయ్య శ్రీ కంఠంనేని అచ్యుతరామయ్య, శ్రీ మాలెంపాటి బాలభాస్కరరావులు మరి 30 మంది ముఖ్య గ్రామాలనుండి వచ్చిన రైతులు ఇరిగేషన్ ట్రాప్ మీటింగులో పరిష్కరించ [illegible]

---

ఒంగోలులో

## వర్తకుల హర్తాళ్

ఒంగోలు, ఆగస్టు 4

గుంటూరు జిల్లా ఒంగోలులోని కొంతమంది వ్యాపారస్తులను కత్తి నిరోధకచట్టం క్రింద శిక్షించినందుకు ఒంగోలు వ్యాపారస్తులందరూ తమతమ షాపులను ఆగస్టు 1 న మూసివేస్తూ హర్తాళ్ ప్రకటించినారు.

ఈ సందర్భంలోనే ఒంగోలు టౌనువద్ద బహిరంగసభ జరిగింది. సభకు బొమ్మిశెట్టి కన్నయ్య అధ్యక్షత వహించగా శ్రీ తాతా చెంచురామయ్య, స్థానిక శాసనసభ్యులు శ్రీ వి. వి. యల్. నారాయణ, కారంశెట్టి దక్షిణామూర్తి ఉపన్యసించారు. వస్తువులు ఉత్పత్తిఅయ్యేదాట పెద్ద పెద్ద హోల్‌సేల్ డీలర్ల వద్ద కత్తి జరుగుచున్నదని, అక్కడనే యీ కత్తి జరగకుండా అరికట్టవలసి యున్నదని వక్తలు కోరారు. పెద్ద వ్యాపారస్తులు, పుట్టత్తిదారులు చేసేతప్పుకు చిల్లర వ్యాపారస్తులనుశిక్షించటంభావ్యంకాదనికోరి రోజుకూవ్యాపారస్తులమీదప్రభుత్వపక్షపాతులు జాస్తి అగుచున్నపని, ప్రతి పుర్యోగి, ప్రతి అధికారి వ్యాపారస్తులనే బాధపెడుతున్నారని వారు విమర్శించారు. అహార వస్తువులలో కత్తి వున్నదీ, లేనిదీ తెల్సుకొనుటకు లేబొరేటరీలో పరీక్షించి హర్తెటులోకి వచ్చినట్లే ఆ వస్తువులనే తాము అమ్ముటకు సిద్ధంగా వున్నామన్నారు.

ఒంగోలు శ్రీ వి. యస్. కృష్ణమూర్తి అడిషనల్ మున్సిపల్ మేజిస్ట్రేటు జూలై 10 న వచ్చిపులను సుబ్బారావుకు తక్కువ రాళ్ళతో తూచినందుకు రు. 200 ల జరిమానా, ఆపుల సుబ్బమ్మ పాలలో నీళ్ళు కలిపినందుకు రూ. 200 జరిమానా, 9 మాసములు శిక్ష, పొన్నూరి సుబ్రహ్మణ్యంకు వుప్పులో మట్టి కలిపినందుకు రు. 200 జరిమానా, 9 మాసములు శిక్ష విధించినందున ఈ హర్తాళ్ జరిగింది. (వి. వి.)

---

## డొమినికన్ రిపబ్లిక్ నుండి అమెరికన్ సైనికుల నిష్క్రమణ

సాంటొడొమింగో, ఆగస్టు 4

1966 జూలై ఒకటి తర్వాత 90 రోజుల్లో డొమినికన్ రిపబ్లిక్‌లోని శాంతి దళాలు ఉపసంహరించ బడాలని అమెరికన్ రాష్ట్రాల ఆర్గనైజేషన్ చేసిన నిర్ణయానుసరించి అమెరికన్లు తమ రెండవ పదాతి దళాన్ని నేటి రాత్రి ఇక్కడనుండి ఉపసంహరించుకున్నారు.

---

లోక్‌సభ ప్రశ్నోత్తరాలు

## కొచ్చిన్ నౌకా నిర్మాణ కేంద్రం

### శ్రీ సంజీవరెడ్డి సమాధానం

కొచ్చిన్ నౌకానిర్మాణ కేంద్రం పని ప్రారంభం చేయడానికి ప్రభుత్వం అడుగుగా వుందని రవాణా-నౌకా పరిశ్రమల మంత్రి శ్రీ సంజీవరెడ్డి లోక్‌సభలోని కేరళ పార్లమెంటు సభ్యులకు తెలియజేశారు. ఇసాన్ నుండి వచ్చిన ప్రాతిపదికపై త్వరగా పరిశీలిస్తామని, ఈ పథకానికి సరిపోయినంత విదేశీ మారక ద్రవ్యం, రూపాయి వనరులను ప్రణాళిక సంఘం కేటాయించగలదని, ఆశిస్తున్నానని అయన అన్నారు.

అనేక సంవత్సరాలుగా మూలవేయబడివున్న యీ పథకాన్ని పరిశీలిస్తామని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు. లోకసభలోని అనేక మంది సభ్యులు స్వల్ప వ్యవధి ప్రశ్నలకు సమాధానం చెప్పుకూ యీవిషయం చెప్పారు.

ఈ ప్రాతిపదికపై ప్రణాళిక సంఘం విదేశీమారక ద్రవ్యం, రూపాయివిలువ సరిగాలేకపోవడం వల్ల క్లిష్టంగావుందని అన్నారు.

అయినా యీ నౌకా నిర్మాణ కేంద్రానికి సంబంధించి అన్ని ప్రయత్నాలు చేయబడతాయని రవాణా ఉపమంత్రి శ్రీ పూనాచా అన్నారు.

ఈ పథకాన్ని తృతీయ పంచవర్ష ప్రణాళికలో కలుపుతామన్న హామీ, దీని పార్లమెంటరీ రికార్డులో యివ్వలేదని అన్నారు.

ఈ పథకంపట్ల ప్రణాళికా సంఘ వైఖరి అనుకూలంగా లేదని పత్రికల్లో వార్తలు వస్తున్నాయని శ్రీ ఎ. కె. గోపాలన్ అన్నారు.

ఈ విషయంపై ప్రణాళికా సంఘం పరిశీలిస్తున్నారనీ, దీనిపై యేదైనా అభిప్రాయం చెప్పడం, కొందరపాటుపర్యవసానాలని శ్రీ పూనాచా అన్నారు.

నౌకా నిర్మాణానికి సంబంధించిన స్థలం నేకనిచ్చడం కాకుండా, యింకా యేమైనా పర్యవసానాలు తీసుకొన్నారా అని శ్రీ అనంద నంబియార్ ప్రశ్నించారు.

అన్ని వివరాలు ప్రాతిపదిక రిపోర్టులో వున్నాయని అన్నారు.

కమ్యూనిస్టులు సభ్యులు శ్రీ వాసుదేవన్ నాయర్ ప్రసంగిస్తూ 10 సంవత్సరాలుగా ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్నది. నిజంగా యీ పథకం ప్రారంభింపబడున్నదా అని నేను తెలుసుకోగోరుతున్నాను" అని అన్నారు.

---

త్రుస్టీలచే

# రు. 2 లక్షల వెలగల ఆలమూరు దేవాలయ భూముల విక్రయం

ఆలమూరు, ఆగస్టు 4

పశ్చిమ గోదావరి జిల్లా తణుకు తాలూకా ఆలమూరు గ్రామంలోయున్న శ్రీ విశ్వేశ్వర స్వామి, శ్రీ సీతారామస్వామి దేవాలయాలకు చెందిన 2 లక్షల రూపాయలు ఖరీదుచేసే 27 ఎకరాల భూమిని పూర్వం ట్రస్టీలుగా వున్న పెద్దమనుషులు తమ పేర సమాధు చేయించుకొని, ఇప్పుడు ఆభూమిని ఇతరులకు అమ్మారు. దేవాలయాలకు చెందిన మరికొంతభూమి ఇప్పటికీ వారి కుటుంబీకుల స్వంత భూమిగానే చలామణీ అవుతున్నది. దీనిపై గ్రామస్తులు అనేక వ్యాయములు పై అధికారులకు జిల్లాస్థల రూపంలో తెలియజేశారు. ఇంతేగాక శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ తెన్నేటి విశ్వనాథం గార్లు శాసనసభలో 18-3-66 తారీఖున మంత్రులను యిదే విషయంపై అడిగారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును వేసి, అమ్మిన భూము లన్నిటినీ వశపరుచుకొంటామని దానికి మంత్రి సమాధాన మిచ్చారు. ప్రభుత్వం నియమించిన ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువచ్చి సుమారు 4మాసములు అయినది. కాని ప్రస్తుత మేనేజింగు ట్రస్టీ శ్రీ పెనుమత్స వెంకట సత్యనారాయణరాజుగారు ఇంతవరకూ ఆఫీసరుకు ఛార్జి అప్పగించలేదు. 10-7-66 తారీఖున శ్రీ సీతారామస్వామి దేవస్థానానికి సంబంధించిన ఛార్జి మాత్రం అప్పగించారు. శ్రీ విశ్వేశ్వరస్వామి దేవస్థానానికి సంబంధించిన 10 వేల రూపాయలను ట్రస్టీ దుర్వినియోగం చేసినట్లు, అందుచేతనే శ్రీ విశ్వేశ్వరస్వామి దేవస్థానానికి చెందిన రికార్డు ఆఫీసరుకు అప్పగించలేదని ప్రజలు భావిస్తున్నారు. ఛార్జిఅప్పగించకుండా కాలయాపన చేస్తున్న ట్రస్టీపై ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గాని, పై అధికారులుగాని ఏవిధమైన చర్యలు తీసుకొనలేదు. దీనిపై చేనేజింగు ట్రస్టీ. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు కుమ్మక్కయ్యారని ప్రజలు చెప్పుకొంటున్నారు. అక్రమాలకు కారణమైన ట్రస్టుబోర్డును రద్దుచేసి, అమ్మివేయబడిన దేవుని భూములన్నీ ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అమ్మివేయబడిన భూముల నెంబర్లు

| | ఎ. సెం. |
|---|---|
| 629/631 | 7—80 |
| 238/ 11 | 1—26 |
| 238/ 2 | 0—95 |
| 239/ 1 | 2—58 |
| 239/ 2 | 0—58 |
| 251/ 2 | 2—68 |
| 249/ 2 A | 2—12 |
| 246/ 2 | 1—05 |
| 254/ | 5—42 |
| 252/ 2 | 2—21 |
| | 26—65 |

ఈ భూమి మాత్రమేగాక, సరోక 12 ఎకరాల భూమిని గూడా అమ్మివేసినట్లు తెలుస్తున్నది. (వి. వి.)

---

# అంతర్జాతీయ అధ్యయన సంస్థలో భారతీయ భాషలకు స్థానంలేని దుస్థితి

## లోక్‌సభలో తీవ్ర విమర్శలు

న్యూఢిల్లీ, ఆగస్టు 4

ఢిల్లీలోని అంతర్జాతీయ భాషా అధ్యయన సంస్థలో భారతీయ భాష నొక్క దానినికూడా అధ్యయనం చేసేందుకు అవకాశంలేని దుస్థితిపై నేడు లోక్ సభలో ప్రతిపక్ష సభ్యులే గాక కాంగ్రెస్ సభ్యులుకూడా తీవ్రంగా విమర్శించారు.

శ్రీ బాగ్లా ఆ అధ్యయనసంస్థలో భారతీయ భాషలను బోధించేందుకే అవకాశాలు లేవని చెబుతూ, సమర్థించుకునేందుకు ప్రయత్నించటంలో సభలో గందరగోళం ప్రారంభమయింది.

---

కం ఏమిటి?

సి. ఐ ఎ మాజీ అధికార్లు 'డేవిడ్ వైజ్' "థామస్ బిరోన్" ప్రచురించిన దానిలో "ది ఇన్‌విజిబుల్ గవర్నమెంటు"లో సి.ఐ.ఎ. వారి యొక్క 80% సమాచారము విద్యాసంస్థలు, స్కాలర్‌షిప్పులు, టెక్నికల్ మేగజైన్స్ ద్వారా వస్తున్నట్టు అమెరికాలో అనేకమంది ప్రముఖ విద్యావేత్తలు సి. ఐ. ఎ. కి అమ్ముడైనట్లు, వారిచేత వ్రాయబడిన 'దీసిస్'ను సి. ఐ.ఎ. ఉపయోగించుకున్నట్లు, సి. ఐ. ఎ ప్రతి విద్యాసంస్థలో విజయం సాధించినట్లు" తెలిపారు.

'న్యూయార్క్ టైమ్స్' ప్రచురించిన వ్యాసములలో ఒక దానిని 'టైమ్స్‌ఆఫ్ ఇండియా' ఏప్రిల్ 21వ తేదీన ప్రచురించింది. దానిలో "దక్షిణ వియత్నాంలో అమెరికా తొత్తు అయిన 'దిన్ దియమ్'ను అధికారము లోకి తెచ్చుటకు సి. ఐ. ఎ. కి మిచిగాన్ స్టేట్ యూనివర్శిటీ 1955 నుండి 1957 వరకు ఒక తొత్తుగానూ ఏవిధంగా పనియోగపడినదీ" తెలిపారు.

"7 సం॥ కాలంలో అనేకకోట్ల డాలర్లతో సాంకేతిక విద్యా సహాయము క్రింద పోలీసులను, ఆఫీసర్లను తయారు చేసి దక్షిణవియత్నాంలో 'దిన్ దియమ్'ను అధికారములోనికి తెచ్చినట్లు" 'రమ్‌పర్ట్స్ మేగజైనులో స్టేన్‌లి.కి.షహబుమ్ (మాజీ వియత్నాం సాంకేతిక విద్యా ప్రాజెక్టు సలహాదారుడు) బయటపెట్టారు.

ప్రొఫెసర్ రాల్ఫ్‌స్మాకలర్, (మిచిగాన్ యూనివర్శిటీలో అంతర్జాతీయ వ్యవహారాల డీన్); ప్రొఫెసర్ రాబర్టష్లిగ్లో (వియత్నాం ప్రాజక్టు యొక్క హెడ్ తమ అధికారి); ఈ ఇద్దరూ సి.ఐ.ఎ.కు, మిచిగాన్ యూనివర్శిటీ దక్షిణ వియత్నాంలో కొనుగోగా పుసమోగపడిన విషయం నిజమేనని ఒప్పుకున్నారు. ఈ ఒక్క ఉదాహరణ చాలు - సి. ఐ. ఎ కి అమెరికన్ యూనివర్శిటీలకువున్న సంబంధాంధవ్యాలకు యిది ఒక పచ్చుకునక.

ఇంకఅనేకఅమెరికాపౌండేషన్లు ప్రపంచమంతటా సి.ఐ.ఎ ఏజంట్సుగతయాచేయుటకు తోడ్పడుచున్నవి. ఇందో - అమెరికన్ పౌండేషన్, సి. ఐ. ఏ. భారత దేశంలో తన కార్యక్రమములను విస్తరించుటకు కాదని, యిది ఒక తొత్తుగు కాదని నమ్మకం ఏమిటి?

ఈ ఫౌండేషన్ యింతప్రమాదకరమైనది కనుకనే ఢిల్లీ, కలకత్తా, బొంబాయిలలోని దాదాపు 600 మంది ప్రముఖ విద్యావేత్తలు, ప్రొఫెసర్లు, లెక్చరర్లు, టీచర్లు దీనిని వ్యతిరేకిస్తున్నారు.

మన విద్యారంగంలో అమెరికాప్రవేశాన్ని విద్యార్థులోకం సహించదు. 'వాయిస్ ఆఫ్ అమెరికా'ను ఏ విధంగా ఏ విద్యార్థి యువక బృందం తెలుకకు దారి పట్టించిందో ఈ ఇందో-అమెరికన్ ఫౌండేషన్‌కు కూడా అదేగతి పట్టించాలి.

### మన కర్తవ్యం

ఆల్ ఇండియా విద్యార్థి ఫెడరేషన్ ఆగస్టు 2 నుండి 8వ తేదీవరకు ఇందో-అమెరికన్ పౌండేషన్ వ్యతిరేక వారం జరుపుమని పిలుపు యిచ్చింది. దీనిని అమలుపరించి ఆగస్టు 8 వ తేదీన ఆంధ్ర దేశంలోని విద్యార్థులోకం మంతా "మూసు ఇందో-అమెరికన్ పౌండేషన్‌ను" అని ప్రధాన మంత్రికి టెలిగ్రామ్స్ పంపాలి.

---

## గరళం - అత్యంత విలువైన పదార్థం

హాస్కో, ఆగస్టు 3

గరళం ఔషధ పరిశ్రమకు అత్యంత విలువైన పదార్థం. దీని విలువ బంగారం కంటే అధికం.

పెద్ద పెద్ద పాముల నుండి యీ గరళం సంతరించుకుంటుంది. 140 గ్రాముల గరళాన్ని పిండాలంటే యిరవై వేలకు పైగా పాముల నుండి దానిని పిండవలసి వుంటుంది. ప్రస్తుత ధరల ప్రకారం ఒక గ్రాము గరళం ఖరీదు 1,400 రూబుళ్ళు బంగారం గ్రాము ధర మూడు మైదులకొని ఎనిమిది రూబుళ్ళుమధ్య మాత్రమే వుంటుంది.

సోవియట్ దేశంలో పాములు పట్టే నిపుణులు చాలా వున్నారు. వీరుతుర్క్‌

# రూకవిలువ తగ్గింపుకు అత్యధికుల నిరసన

## అవిశ్వాస తీర్మానంపై చర్చలో వెల్లడి అయిందని శ్రీ హిరేన్ ముఖర్జీ

న్యూఢిల్లీ, ఆగస్టు 4

ప్రభుత్వ అక్రమ చర్యలకు పరాకాష్ఠ, చిహ్నము అయిన రూకవిలువ తగ్గింపును అత్యధిక సంఖ్యాకులు వ్యతిరేకిస్తున్నారనేది అవిశ్వాసతీర్మానంపై జరిగిన చర్చలో ప్రస్ఫుటమయిందనీ, రూకవిలువ తగ్గింపు ఒత్తిడిని ముందుగానే నిరోధించడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకొన్నట్లు రుజువుకాలేదని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ హిరేన్ ముఖర్జీ నేడు లోక్‌సభలో అవిశ్వాస తీర్మానంపై చర్చకు సమాధానమిస్తూ అన్నారు.

శ్రీ ముఖర్జీ ఇంకా ఇలా అన్నారు :

"రూక విలువ తగ్గింపు ఫలితంగా తీసుకోవలసిన చర్యలను గూర్చిన హామీలు రోజు పుట్టుస్తున్నాయి. అలా తీసుకోవలసిన చర్య ఒకటే : ఈ ప్రభుత్వాన్ని, ఈ మూకనంతటినీ గద్దెనుంచి నెట్టి వేయటం."

"తమ కరెన్సీ విలువను తగ్గించడానికి ముందు ఇతర దేశాలు ఏమిచర్యలు తీసుకున్నవో మంత్రులు గుర్తించారా? కరెన్సీ విలువ తగ్గింపు అనంతరం ఆ దేశాలు ఏమి చేసామో గ్రహించారా?" అని ముఖర్జీ ప్రశ్నించారు.

పౌండ్ విలువ పడిపోకుండా బ్రిటన్ చేస్తున్న యత్నాలు, పడుతున్న తాపత్రయం చూస్తూనే వున్నారు కదా? అన్నారు.

కాని మన ప్రభుత్వానికి ఇప్పుడయినా ఏమి చేయాలనే విషయంలో ఒక నిర్దిష్ట అభిప్రాయం లేదని ఆయన విమర్శించారు.

1948-1965 సంవత్సరాలమధ్య ప్రభుత్వం చేసుకున్న ఆహార దిగుమతులను గురించి ప్రస్తావించి 2667 కోట్ల రూపాయల విలువ గల 650 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను మనం దిగుమతి చేసుకున్నాం. ఇందులో 1500 కోట్ల రూపాయలవరకు పి. యల్. 480 నిబంధనక్రింద తెప్పించటం జరిగింది.

అవసరమయిన ఆహార ధాన్యాల దిగుమతికి మేము అభ్యంతరం పెట్టబంలేదు. అత్యవసర పరిస్థితిలో ఎదుర్కోవటానికి నిల్వలు పెట్టేందుకు అమెరికా నుండి దిగుమతులు చేసుకున్నామని మాజీ ఆహార మంత్రి అంటున్నారు. కాని దేశంలో ఎన్నివేల టన్నుల ఆహారధాన్యాలను ప్రభుత్వం నిల్వచేసిందో చూపిస్తారా?

భారతదేశపు కరెన్సీ కోట్లాది రూపాయలు యిప్పుడు అమెరికావాళ్ళ చేతుల్లోవుంది. అక్కడ్నుంచో అమెరికా గూఢచారిశాఖ మన దేశంలో పనిచేస్తున్నది, అందువల్ల పాటిల్ చెబుతున్నది పట్టి ఆబద్ధమని దేనే చెప్ప నక్కరలేదు.

అమెరికాగాని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థగాని రూకవిలువ తగ్గింపు విషయంలో పట్టిడీ పెట్టలేదని, కేవలం సలహామాత్రం యిచ్చి పూరుకున్నదని పాటిల్ చెప్పిన మాటలను గురించి ప్రస్తావించి, రైల్వే మంత్రి ఇంకా ఎవరినీ మోసం చేయలేరని అన్నారు.

దక్షిణ అమెరికా దేశాలు తమ కరెన్సీ విలువను తగ్గించాలని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ అదేశాలపై తెచ్చిన పత్రికను గురించి తెలుపుతూ, వెలుపల్ల గ్రంథాల నుంచి కొన్ని భాగాలను ముఖర్జీ సభవారికి చదివి వినిపించారు. ఇంకా రైల్వే మంత్రి చెప్పే మాటల్ని నమ్మమంటారా? అని ప్రశ్నించారు.

రూకవిలువతగ్గించినప్పుడయినా ఏపరిస్థితుల ఎగుమతుల్ని అధికంచేసే శక్తివుందో? ఏ పరిస్థితులో విదేశీ వస్తువులను బదులు స్వదేశీ వస్తువుల్ని వినియోగించుకోవటానికి అవకాశాలున్నయో, ప్రభుత్వానికి ఒక అవగాహనవుందా? అని సవాలు చేశారు.

రూక విలువ తగ్గింపు వంటి నిర్ణయం, యుద్ధ విషయాలమాదిరిగా రహస్యంగా వుండవలసిందే. అయితే యుద్ధకాల పద్ధతులు వంటి పద్ధతులను ప్రభుత్వం ఎందుకు తీసుకోలేదు.

బ్లాక్ మార్కెట్ ద్వారానో, లేక రేడియోలో ధరలు పడవటంద్వారానో కరెన్సీ విలువ తగ్గింపువల్ల పెరిగే ధరలను అరికట్టగలరా? అని శ్రీ హిరేన్‌ముఖర్జీ ప్రశ్నించారు.

శ్రీ హిరేన్ ముఖర్జీ సమాధానం తరువాత అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ జరిగింది. తీర్మానానికి అనుకూలంగా 61 మంది, వ్యతిరేకంగా 267 మంది ఓటు చేశారు.

అవిశ్వాసతీర్మానంపై జరిగిన చర్చ సందర్భంలో తన ప్రభుత్వంపై వచ్చిన విమర్శలను ప్రధాని ఇందిరాగాంధి జవాబిస్తూ చేసిన ప్రసంగంలో గందరగోళం అమాయకత్వం మూర్తీభవించి వుందని, ప్రతిపక్ష నాయకులు ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ వ్యాఖ్యానించారు.

'రాజకీయరంగంలో ప్రవేశించిన చిన్న యువతి కయితే, ఇటువంటి ప్రసంగంద్వారానే తనుసేసేనాని ఒక పెద్ద దేశాధినేతను తగుదు' అని ముఖర్జీ అన్నారు.

ఇందిరాగాంధి తన 3గంటలపాటు ప్రసంగం లోంచి పలుమార్లు ప్రతిపక్ష సభ్యుల అస్తవ్యస్తపరచటానికి ప్రయత్నించారని ఆయన అన్నారు.

న్యాయప్రక్రియకు రూపకల్పనజరుగుతున్నదని, త్వరలో సవరణముందుంచుతామని ఇందిరాగాంధి అన్నప్పుడు "అన్యాయ ప్రక్రియను పరిశీలించండి అయిన అన్యాయమా అని ఒక ప్రతిపక్ష సభ్యుడు అన్నప్రశ్న చేశారు.

ప్రతిపక్ష సభ్యుని వ్యాఖ్య ఇందిరా గాంధీకి ఆగ్రహం కలిగించింది.

అమెరికన్ సామ్రాజ్య వాదుల పాదసేవ చేసే దేశంగా భారత్‌ను ఈ ప్రభుత్వం చేస్తున్నదని, ఫ్రాంక్ ఆంథోని నిన్న అన్న మాటలు దాదాకారమయినవని ఇందిరాగాంధి ఈ సందర్భంలో అన్నారు.

భూమిలేని వ్యవసాయ కార్మికులు, హరిజనుల జీవన పరిస్థితిని మెరుగు పర్చడానికి తన ప్రభుత్వం ప్రాముఖ్యత యిస్తుందని ఇందిరాగాంధి అన్నప్పుడు ఏ పద్ధతుల్లోనా ఎలా చేస్తుందనీ పలువురు సభ్యులు అడ్డు ప్రశ్నలు వేశారు.

## ప్రధాని ఆత్మసమర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 4

రూపాయివిలువ తగ్గింపు నిర్ణయం, ఇతరులవత్తిడివల్ల చేయలేదని అంటే దాని అర్థం, అంతర్జాతీయ సహాయక సంస్థ, ప్రభుత్వానికి చెందిన ఆర్థిక ప్రవీణులు, యింకా యితరులు, సలహా యివ్వలేదని చెప్పదలచేదని లోక్‌సభలో ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు.

రూపాయి విలువ తగ్గింపు నిర్ణయంపై ప్రసంగించిన వారు యీనిర్ణయం మంచిదో చెడ్డదో, చెప్పకుండా తామవత్తిళ్ళవల్ల యీ నిర్ణయం చేశామని మాత్రమే చెల్కొన్నారని ప్రధాని అన్నారు. అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినవాళ్ళు, రూపాయి విలువ తగ్గింపుకు వ్యతిరేకంగా, ఒక్క వాదనమనుగూడా చేయలేకపోయారంటూ ప్రసంగించారు.

ఇప్పుడు రూపాయి విలువ తగ్గింపు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్న ఒక ఆర్థికవేత్త ఈ నిర్ణయాలకి ఆరు మాసాలముందు అయనే రూపాయివిలువ తగ్గించాలని వాదించాడని ప్రధాని అన్నారు. (అయితే ఆయన పేరు మాత్రం చెప్పలేదు)

అవిశ్వాసతీర్మానంపై చర్చ సందర్భంగా డి. ఎం. కె. సభ్యుడు శ్రీ మనోహరన్ ఈ నిర్ణయం తీసుకోకోయేముందు, ప్రభుత్వం యెవరితోనైనా సంప్రదించిందా అని అడిగిన ప్రశ్నను ప్రస్తావిస్తూ మన ఆర్థిక వేత్తలతోనేగాక ప్రభుత్వానికి చెందిన సాంకేతిక ప్రవీణులతో గూడా చర్చించామని అన్నారు. అనేకమంది, ఆర్థిక వేత్తలతో సంప్రదించామని ప్రధాని అన్నారు.

రూపాయి విలువ తగ్గింపు మంచిదని ప్రభుత్వం ఎప్పుడూ చెప్పలేదనీ, అదేవిధంగా త్వరపడలేదనీ, కాని, యీ సమస్య పట్ల అనేక విధాలుగా చర్చించి బాధాకరమైన అలోచనతోనే యీ నిర్ణయం చేశామని అన్నారు.

ఈ నిర్ణయం విచారకరమైంది. కానీ తప్పకనే యిలా చేశాము అని అన్నారు.

గత విధానాలు తప్పుకు విధానాలు గాబట్టి రూపాయి విలువ తగ్గింపు జరిగిందని చెప్పడం. పూర్తిగాతప్పని ప్రధాని అన్నారు.

ఆమె యింకా యిలా అన్నారు :

పరిస్థితుల పత్తిప్పు పరిశీలనంగా మేము ఈ నిర్ణయం తీసుకొన్నాం. సరిహద్దులో దురాక్రమణ, ఆర్థిక వ్యవస్థలో తీవ్రమైన ఒత్తిళ్లు అనావృష్టి యీ పరిస్థితుల నుండి ఉద్భవించిన ఆర్థిక స్థితిగతులవల్ల ఈ నిర్ణయం తీసుకొన్నాం. అంతేగాని, పెనుక నుండి యెవరూ వత్తిడి చేయలేదు."

ఈ నిర్ణయం కట్ట తెరచుకొని చేశాం. మీ జీవిస్తున్న ఆర్థిక పరిస్థితిని అదుపులోకి దానికి యీ నిర్ణయం తీసుకున్నాం. పరిస్థితిని బాగా అదుపులో వుంచుకొనడానికే యీ నిర్ణయం చేశాము."

రూపాయి విలువ తగ్గింపు కారణంగా కలిగే, దీర్ఘకాలిక పరిణామంవల్ల ఆర్థిక రంగం పెరుగుతుందని అన్నారు.

అదుపులో పెట్టడానికి ఎన్నో ప్రయత్నాలు చేసినా గత కొన్ని సంవత్సరాలుగా పెరుగుతున్నధరలను ఒక్కసారి అదుపులో పెట్టడానికి యిది దివ్య ఔషధం కాదని ప్రధాని అన్నారు.

భారత, విదేశీ వ్యాపారాన్ని జాతీయం చేస్తే రూపాయి విలువ తగ్గింపు నివారింపబడి వుండేదని, ప్రతిపక్ష నాయకుడు శ్రీ హిరేన్‌ముఖర్జీ వాదనను ప్రస్తావిస్తూ విదేశీ వ్యాపారాన్ని కొన్నిదేశాలు జాతీయం చేసినా, తమ కరెన్సీ విలువ తగ్గించవలసి వచ్చిందని అన్నారు.

1961 జనవరిలో, సోవియట్ యూనియన్ పెద్ద రూబుల్ ను ప్రవేశపెట్టిందనీ, యిది యింకా కొనసాగుతూనే వున్నదని, యిలా చేయడం అంటే, 99 శాతం విలువ తగ్గించడమేనని ప్రధాని అన్నారు. ఇటీవల యుగోస్లావియా కూడా తమ కరెన్సీ విలువ తగ్గించిందని అన్నారు.

గత మాసంలో తాను యుగోస్లావియాలో వుండగా దీనార్ విలువ తగ్గింపువల్ల యుగోస్లావ్ దేశ ఆర్థికవ్యవస్థ బలపడడాన్ని తాను కనుగొన్నానని అన్నారు. కాబట్టి రూపాయి విలువ తగ్గింపు హర్షణీయమని అన్నారు.

ఈ సమస్యపై ప్రతిపక్షం అసంతృప్తిగల వాదనలు తెచ్చిందని అన్నారు. స్వదేశీ ఉద్యమాన్ని పునః ప్రారంభించవలసిన శ్రీహిరేన్ ముఖర్జీ చెప్పారని, తానుగూడా యీ విషయాన్ని తన వర్గజనలో చెప్పానని అన్నారు.

"జమ్మూ-కాశ్మీర్‌లోను దుశ్చేష్టలు చేయగలరన్న విషయంపై మనకు భ్రమలు వుండరాదు. దేశ రక్షణాదృత ప్రభుత్వానికి పూర్తిగా తెలుసును. మనదేశంలో యే ప్రాంతాలపైనా దుశ్చేష్టలు అవలంబించేవారిని మెదలొక్కుతాం" జమ్మూ-కాశ్మీర్‌లో, దుశ్చేష్టలు సాగించడానికి ప్రయత్నించే ఎవరినీ మెదలొక్కుతాం"అని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి అన్నారు.

## ఇందిరాగాంధితో ఇ. ఎమ్. ఎస్. భేటి

న్యూఢిల్లీ, ఆగస్టు 4

మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ నంబూద్రిపాద్ ఈరోజు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకుని ప్రభుత్వం అదనంగా విధించనున్న నిర్బంధ వినిమయపట్ల తమ పార్టీ అభిప్రాయాలను తెలియ చేశారు.

ప్రధానితో జరిపిన 30 నిముషాల సంభాషణ సందర్భంలో, రక్షణ చట్టం సవరణ బిల్లు, చట్ట విరుద్ధచర్యల నిరోధక బిల్లులపట్ల తమ పార్టీ నిరసనను ఇందిరాగాంధికి వివరించానని నంబూద్రిపాద్ అన్నారు.

బిల్లును చట్టం చేయటంద్వారా ప్రభుత్వం మీకు సమాధానం చెప్పుకుంటుందని ఒక విలేకరి వ్యాఖ్యానించారు.

సంభాషణల సందర్భంలో ప్రధాని ఏమి చెప్పిందీ తెల్పడానికి నంబూద్రిపాద్ నిరాకరించారు.

మీసంభాషణ "వన్ పేజ్ ప్రొఫైల్ లాంటిదా?" అని ఒక విలేకరి అడిగాడు

ఇద్దరు తెలివైనవారు కలుసుకున్నప్పుడు ఎవరూ 'వన్ పేజ్ ప్రొఫైల్' పద్ధతిని సహించరని నంబూద్రిపాద్ చెప్పారు.

కాంగ్రెస్‌ను వామపక్షపార్టీలు అంతగట్టిగా వ్యతిరేకించడానికి కారణం ఏమిటని ఒక విదేశీ విలేకరి అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పా" ఇన్ని సంవత్సరాల పరిపాలన తర్వాత ఢిల్లీలో ఒక మధ్య తరగతి ఉద్యోగి అయినా కాంగ్రెస్‌ను బలపరుస్తున్నారని మీరు చెప్పగలరా? అని అన్నారు.

ఎందుకు కాంగ్రెస్‌ను వ్యతిరేకిస్తున్నామో చెప్పాలంటే కొంచం సుతర్కభాషలో చెప్పాల్సి వస్తుందని నవ్వుల మధ్య నంబూద్రిపాద్ అన్నారు.

## శ్రీ నంబూద్రిపాద్ పత్రికాగోష్ఠి

న్యూఢిల్లీ, ఆగస్టు 4

భారతదేశానికి వ్యతిరేకంగా, చైనా-పాకిస్తాన్ రెండుదేశాలు కుమ్మక్కు అయినాయన్న ప్రచారం అమెరికావాళ్ల యేర్పాటే ప్రమాదాన్ని కప్పిపుచ్చడానికి కొంత మంది చేసే "తెలివైన ప్రయత్నం"అని మార్క్సిస్టుపార్టీ నాయకుడు శ్రీనంబూద్రిపాద్ నేడిక్కడన్నారు.

శ్రీ నంబూద్రిపాద్ నేడిక్కడ పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ, ఆర్థికంగానూ, రాజకీయంగానూ, దౌత్య వ్యవహారాల్లో, యింకా యితరంగానూ, అమెరికా ప్రమాదమున్నదని అన్నారు.

చైనా-పాకిస్తాన్ మధ్య యేలాంటి ప్రమాదం లేదని మీరు భావిస్తున్నారాలనిఒక విలేకరి ప్రశ్నించగా యిరుగు పొరుగు దేశాలతో సంబంధాలు లేకపోతే యీప్రమాదాలు తప్పవని అయన అన్నారు.

అందుకే తమపార్టీ యిరుగు పొరుగు దేశాలతో వున్న వివాదాలను పరిష్కరించుకొనడానికి అన్ని ప్రయత్నాలు చేయాలని డిమాండ్ చేస్తున్నదని ఆయన అన్నారు.

"మీరు వివాదాలను పరిష్కరించుకొనడానికి ప్రయత్నించారు, ప్రమాదులేని పరిస్థితి యేర్పడాలంటారు. రెండు విధాలా ఎలా సాధ్యం అని ఆయన అన్నారు.

ఈ విషయంలో మీ పార్టీ పొరపాటేమి కుంటుందా అని ప్రశ్నించగా, 'మా పార్టీ ప్రభుత్వంలోవుంటే అలాగే చేస్తుందని' అన్నారు.

చైనాతో మామూలు సంబంధాలు యేర్పాటు చేసుకొనడానికి, శ్రీ ఆర్. కె. నెహ్రూ చెప్పినట్లు రాయబారులను నియమించాలని అన్నారు.

మీరు సమస్యలను మరితక్కువ అంచనా కడుతున్నారనీ, అనుకూలంగల, దౌత్య ప్రతినిధులువున్న చైనా, సోవియట్ దేశాలు రెండూ వ్యతిరేకంగా వున్నాయికదా అని విలేకరి ప్రశ్నించారు.

ఈ విషయం ఆర్. కె. నెహ్రూకు తెలియదా? అయినా ఆయన నూచించుతున్నారు. ఎందుకు అంగీకరించలేదు" అని నంబూద్రిపాద్ అన్నారు. ఈ విషయాన్ని ఉదయం ప్రధానికి తెలియపరచానని ఆయన అన్నారు.

అయితే యిందుకు ప్రధాని ఏమన్నారో చెప్పకుండా ఒక పద్ధతు తీసుకుంటే తర్వాత వి అవే ప్రారంభమవుతాయని అన్నారు.

భారత సోవియట్ సంబంధాలను ప్రసంశిస్తూ సోవియట్‌పై చైనా నిందా ప్రచారం చేయడంవల్ల అమెరికాకే చైనా దోషతుతున్నదని సోవియట్ ప్రధాని కొసిగిన్ ఇచ్చిన ప్రకటనపై వ్యాఖ్యానించవలసిందిగా, ఒక విలేకరి కోరగా, ఆ లీన దేశంతో, సోషలిస్టు దేశంగానీ శిబిరంగానీ, ప్రత్యేక తరహా సంబంధాలు పెట్టుకోవాలా లేదా, అన్నవిషయం ఆదేశంయొక్క, పార్టీ ప్రభుత్వం నిర్ణయించవలసి వుందనీ, దానిని ఖండించడం లేక ఆమోదించడం తమపార్టీ చేయదని అయన అన్నారు.

ఆగస్టు 9 న పాకిస్తాన్ లో అణుబాంబు దినోత్సవం జరపబడుతుందని పాకిస్తాన్ రేడియో ఆగస్టు 3 న ప్రకటించింది.

# ఉ.ప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన అదనపు కరువుభత్యానికి ఉద్యోగులసంఘ తిరస్కృతి

అలహాబాద్, ఆగస్టు 4

ఉత్తరప్రదేశ్ రాష్ట్రప్రభుత్వోద్యోగులకు కరువుభత్యాన్ని నామమాత్రంగా పెంచుతూ ప్రభుత్వం చేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ, ప్రభుత్వం తన హామీలను నిలబెట్టుకోలేకపోయిందని. కరువుభత్యం సమస్యను మధ్యవర్తి తీర్పుకు వదలివేయాలని, అలా జరగకపోతే, రాష్ట్రప్రభుత్వోద్యోగులు ప్రత్యక్ష కార్యాచరణకు దిగక తప్పదని ఉత్తరప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీసెస్ అసోసియేషన్ల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. కె. పిళ్ళై నేడిక్కడ హెచ్చరించారు.

ఏకపక్షంగా తీసుకోబడిన ఈ నిర్ణయానికి నిరసనగా ప్రత్యక్ష కార్యాచరణ కార్యక్రమాన్ని రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి త్వరలో సమావేశం కానున్నదని అయన తెలిపారు.

నెలసరివేతనం రు.200లోపు పొందేవారికి కరువుభత్యాన్ని 5 రూపాయలు, రు 300 నుండి 900 వరకు నెలసరి వేతనం పొందేవారికి కరువుభత్యాన్ని రు. 8 లు పెంచడానికి నిర్ణయిస్తూ రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీమతి సుచేతా కృపలానీ నిన్న శాసనసభలో ప్రకటన చేసిన విషయం 'విశాలాంధ్ర' పాఠకులకు విదితమే.

కరువుభత్యంపై వేతనాల క్రమబద్ధ కమిటీ చేసిన సిఫార్సులను అమలుజరపడంలో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం విఫలమయిన కారణంగా, కరువుభత్య వివాదాన్ని మధ్యవర్తితీర్పుకు వదలివేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సంఘాల సమన్వయ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. సి. దేవర్ డిమాండ్ చేశారు.

## కృష్ణా నది వరద ఉధృతి

విజయవాడ, ఆగస్టు 5

విజయవాడ బ్యారేజీవద్ద కృష్ణా నది నీటి మట్టం నేటి ఉదయాన 12.4 అడుగులు వుంది. గత 24 గంటలలోను నీటి మట్టం 4 అడుగులు పెరిగింది.

కృష్ణా నది నీటి వరద ఉధృతంగా వున్నదని, కనుక ముంతు జాగ్రత్తలు తీసుకోవాలని కృష్ణా, గుంటూరు జిల్లా అధికారులకు పైనుంచి అదేశాలు వచ్చాయి.

## మార్క్సిస్టు పార్టీచే దేశవ్యాపిత ఆందోళన

### ప్రభుత్వ దమన కాండకు వ్యతిరేకంగా

న్యూఢిల్లీ, ఆగస్టు 4

ప్రభుత్వం తీసుకొంటున్న నిర్బంధ చర్యలకు వ్యతిరేకంగా దేశవ్యాపిత ఆందోళన సాగించాలని మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ పొలిట్ బ్యూరో నిర్ణయించింది.

దేశరక్షణ సవరణబిల్లు, అక్రమ చర్యల నివారణబిల్లుబాంటివి ప్రజల ఆగ్రహాన్ని మరింత రేకెత్తిస్తాయని పొలిట్‌బ్యూరో హెచ్చరించింది.

బెంగాల్, కేరళ, ఉత్తరప్రదేశ్‌లోసాగిన ప్రజాఉద్యమం రుజువుచేసినట్లుగా, ప్రభుత్వ నిర్బంధచర్యలవల్ల, ప్రజలు తమ న్యాయమైన కోర్కెలకై పోరాడకుండా నిరోధించజాలదని పొలిట్‌బ్యూరో తీర్మానించింది.

పొలిట్‌బ్యూరో నిర్ణయాలను నేడిక్కడ జరిగిన పత్రికా గోష్ఠిలో శ్రీ ఇ. యం. యస్. నంబూద్రిపాద్, శ్రీ జ్యోతిబసు వివరించారు. శ్రీ ఎ. కె. గోపాలన్ కూడా పత్రికా గోష్ఠికి హాజరయ్యారు.

## కమ్యూనిస్టుపార్టీపై ఆరోపణ

వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఎన్నికల సర్దుబాట్లు చేసుకోవాలని ఏకు అతివాద పార్టీలు చేసుకొన్న ఒప్పందానికి పొలిట్ బ్యూరో హర్షం ప్రకటించింది. అయితే ఈ ఒప్పందాన్ని అమలు జరపటంలో భారత కమ్యూనిస్టుపార్టీ చిక్కులు కల్పిస్తూ పుండటం బాధకరంగా వున్నదని పొలిట్‌బ్యూరో అభిప్రాయపడింది.

ఈ సమస్యపై పార్టీ విడుదలచేసిన ప్రకటనలో ఇలా వుంది :

"ఏ నియోజకవర్గంలో ఏ పార్టీ ఎక్కువ బలంగా వుందో ఆ పార్టీకి ఆ నియోజకవర్గాన్ని కేటాయించాలనే, సరియైనసూత్రాన్ని ఆధారంగా చేసుకొని సీట్లు కేటాయించాలి. ఇందుకు రాష్ట్ర కమిటీలు ప్రయత్నిస్తున్నవి. కాని రివిజనిస్టులు ఈ సూత్రాన్ని అంగీకరించకపోవడం శోచనీయం. అయితే ఇందువల్ల ఉత్పన్నమయ్యే చిక్కులు అధిగమించబడగలవని పొలిట్‌బ్యూరో ఆశిస్తున్నది, ఇతర పార్టీలతో ఎన్నికల సర్దుబాట్లు కుదుర్చుకోవడానికి రాష్ట్ర కమిటీలు చేస్తున్న ప్రయత్నాలు కొనసాగించాలని పొలిట్‌బ్యూరో ఆదేశిస్తున్నది.

ఎన్నికల సర్దుబాట్లపై పత్రికా గోష్ఠిలో ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు శ్రీ నంబూద్రిపాద్ సమాధానం చెప్పుతూ రెండు కమ్యూనిస్టు పార్టీలు క్రింది రెండుసూత్రాల ప్రాతిపదికపై చిత్తశుద్ధితో సంప్రదింపులుజరిపితే చిక్కులు విడిపోగలవని అన్నారు : (1) ఆయాపార్టీల బలాన్నిబట్టి స్థానాలు కేటాయించబడాలి. (2) ఒక ప్రాంతంలో ఒక పార్టీకి తక్కువ బలం వున్నప్పటికీ, దానికి వ్యతిరేకంగా వెంటనే నిర్ణయం చేయరాదు. అవసరమైనచోట్ల సమిష్టి బ్యాలేటు జరపి, తద్వారా నిర్ణయం చేయవచ్చు."

## అయూబ్ ఖాన్‌తో కేవల్ సింగ్ చర్చ

కలకత్తా, ఆగస్టు 5

పాకిస్తాన్‌లోని భారత హైకమిషనర్ శ్రీ కేవల్‌సింగ్ నేటి ఉదయాన పాకిస్తాన్ అధ్యక్షులు అయూబ్‌ఖాన్‌ను కలుసుకొని చర్చలు జరిపారని పాకిస్తాన్ రేడియో నేటిరాత్రి ప్రకటించింది.

వారిద్దరూ దేనిని గురించి చర్చించారో మాత్రం ఆ రేడియో ప్రసారంలో చెప్పలేదు.

## రూక విలువ తగ్గింపు 'యోధత్రయం'

న్యూఢిల్లీ, ఆగస్టు 4

ప్రణాళిక, ఆహార, ఆర్థిక మంత్రులు మగ్గురూ 'రూక విలువ తగ్గింపుకు పోరాడిన యోధత్రయం' అని శ్రీ హిరేన్‌ముఖర్జీ నేడు లోక్‌సభలో ప్రకటిస్తూ అన్నారు.

అయితే వీరు అయుధాలులేని యోధులని అన్నారు.

రూకవిలువ తగ్గింపును యావజ్జాతి వ్యతిరేకిస్తున్న విషయం వ్యక్తమయిందనీ ఈ ముగ్గురు రాజీనామా చేయడం సమంజసమని అన్నారు.

## కాంగ్రెస్‌నుండి బెంగాల్ ఎం.ఎల్.ఎ రాజీనామా

కలకత్తా, ఆగస్టు 4

పశ్చిమ బెంగాల్ శాసనసభ్యులు మిదనాపూర్ కాంగ్రెస్ కమిటీలోని ప్రముఖుడు అయిన శ్రీ రజన్ కట్నా మనిక్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు.

కాంగ్రెస్ శాసనసభా పార్టీ అధ్యక్షునికి వ్రాసిన లేఖలో అయన యిలాచెప్పారు.

"నేడు అవినీతికి, పక్షపాతానికి అలవాలమైపోయిన కాంగ్రెసులో వుండటం అప్రతిష్ఠాకరమని నేను భావిస్తున్నాను."

## ధరలు పెరిగినమాట నిజమేనని కేంద్ర కార్మికమంత్రి ఒప్పుకోలు

జైపూర్, ఆగస్టు 5

రూక విలువ తగ్గింపు అనంతరం కొన్ని సరకుల ధరలు పెరిగినమాట నిజమేనని, ఈ సరుకుల ధరలు పెరుగుదలకు పద్ధతియైన కారణాలు కూడా లేవని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నిన్న యిక్కడ పత్రికాగోష్ఠిలో ప్రకటించారు.

రూక విలువ తగ్గింపు నిర్ణయం ప్రజలలో తీవ్రనిరసనకు గురికాగలదని తెలిసే తామీ తీవ్రనిర్ణయం చేశామని, దేశప్రయోజనాలను ఆశించి ఈ చర్య తీసుకొన్నామని అయన వాపించారు.

నల్లధన ప్రణాళికా కాలంలో ప్రభుత్వ కార్మిక విధానాలలో ఎట్టి మార్పు వుండబోదని, లేకపోతే 'లే ఆఫ్', రిట్రెంచిమెంట్ వంటి బాటిసుంచి కార్మికులకు రక్షణ కలుగచేయడానికి స్వల్ప మార్పులు జరుగుతాయని శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నారు.

ఆయన పరోక్ష ప్రశ్నకు సమాధానం చెబుతూ, ఈ పార్లమెంటు సమావేశంలోనే పారిశ్రామిక వివాదాల సవరణ బిల్లును ప్రతిపాదించడానికి ప్రయత్నిస్తామన్నారు.

## భూగర్భ అణ్వస్త్ర ప్రయోగాల నిషేధం సోవియట్ యూనియన్ అనుకూలమని ఇజ్వెస్తియా ప్రకటన

మాస్కో, ఆగస్టు 4

భూగర్భ అణ్వస్త్ర ప్రయోగ పరీక్షలపై వెంటనే ఒక ఒప్పందానికి రావటానికి సోవియట్ యూనియన్ అనుకూలమేనని సోవియట్ దినపత్రిక ఇజ్వెస్తియా నేడు తెలిపింది.

భూగర్భంలో జరిపే అణ్వస్త్ర ప్రయోగ పరీక్షలపై జరిగే ఏ ఒప్పందంలోనా అంతర్జాతీయ తనిఖీ, కంట్రోలుకు లోబడివుండాలని అమెరికా కృతనిశ్చయమైన కోర్కెలను కోరుతున్న దని ఇజ్వెస్తియా విమర్శించింది.

సెంట్రల్ జపాన్‌లోని మాట్సుషిరోలో ఆగస్టు 3 న భూకంపం సంభవించి 32 శవాలు దెబ్బతిన్నాయి. రెండు యిళ్ళు పూర్తిగా నాశనమయ్యాయి.

## సదర్న్ పూర్తోలో విశ్వవిద్యాలయం

న్యూఢిల్లీ, ఆగస్టు 5

సంబల్పూరులో విశ్వవిద్యాలయం ప్రారంభించాలన్న ఒరిస్సా ప్రభుత్వ ప్రతిపాదనను యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషను సూత్రప్రాయంగా ఆమోదించినదని విద్యామంత్రి శ్రీ చాగ్లా నేడు రాజ్యసభలో చెప్పారు.

## ఇండియన్ హ్యూం పైప్ కంపెనీ సమ్మె పరిస్థితి

### మేనేజిమెంటు మొండివైఖరి

హైదరాబాద్, ఆగస్టు 5

ఇండియన్ హ్యూంపైప్ ఎంప్లాయీస్ యూనియన్ క్రింది ప్రకటన చేస్తున్నది :

"బోనస్, కరువుభత్యం వేతనాలు మొదలగు సమస్యలను మధ్యవర్తి తీర్పు ద్వారాను, రాజీ సంప్రదింపుల ద్వారాను పరిష్కరించుకోవాలని ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ యజమానులు కోరగా కార్మికులతో ఒప్పందం చేసుకొన్నాము. ఆ ఒప్పందాన్నుండి తప్పుకోవడానికి యజమానులు చేస్తున్న ప్రయత్నాలకు నిరసనగా కార్మికులు జూలై 26 నుండి సమ్మె చేస్తున్నారు.

ఈ ఒప్పందానికి కట్టుబడి వుండవలసిందిగా లేబర్ డిపార్టుమెంటు యజమానులకు సలహా ఇచ్చింది. కాని యజమానులు లేబరుడిపార్టుమెంటు లేఖకు సమాధానం పైతం ఇవ్వలేదు.

కార్మికులు తమ ఐక్యత, సంఘటిత బలం ద్వారా తమ కోర్కెలను సాధించుకోగలరు."

## శ్రీ భగత్‌దయాల్ శర్మ హరియానా ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నిక

చండీఘర్, ఆగస్టు 4

నూతన హరియానాప్రదేశ్ కాంగ్రెస్‌అధ్యక్షునాశ్రీ భగత్ దయాల్‌శర్మ నేడు ఎన్నికయ్యారు.

## విశాలాంధ్ర 5

## కుంటి సమాధానం

(1 వ పేజీ తరువాయి)

సాకల్యంగా వివారణ జరిపించాలని డిమాండ్ చేశారు. 4వ నిముషాలసేపు సభ్యులు తీవ్రంగా ప్రశ్నల వర్షం కురిపించారు. సభలో చాలా గందరగోళం చోటుచేసింది. ఈ పాత్యపుస్తకాన్ని వెంటనే ఉపసంహరించాలని ఆదేశాలు జారీ చేస్తామని, హోంమంత్రి నందా హామీ యిచ్చారు. అయితే నందా చెప్పిన సమాధానంపట్ల సభ్యులు సంతృప్తి చెందలేదు.

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ సభ్యుల డిమాండ్లను అంగీకరిస్తూ యీ విషయంపై ప్రభుత్వం వివారణ జరిపిస్తుందని చెప్పారు.

ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ కాశీరాం గుప్తా కాల్‌టెక్సస్ నోటీసుపై హోం మంత్రి నందా, తయారుచేసుకొన్న ఒక ప్రకటన ద్వారా సమాధానంయిస్తూ కాశ

## ముఠా బలంకోసం ముఖ్యమంత్రి అధికార దుర్వినియోగం

### పార్లమెంటుసభ్యుని ఫిర్యాదు

న్యూఢిల్లీ, ఆగస్టు 4

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘంలో భాళీగావున్న స్థానానికి తన అభ్యర్థిని గెలిపించుకునేందుకుముఖ్యమంత్రిశ్రీబ్రహ్మానందరెడ్డి, తన అధికారాలను, హోదాను ఉపయోగిస్తున్నారని, కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు శ్రీ బి. రాజగోపాలరావు ఆరోపిస్తూ ఒక ప్రకటన చేశారు.

ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘంలో శ్రీ అలపాటి మృతి వల్ల ఏర్పడిన భాళీకి ఆగస్టు 18 న ఎన్నికలు జరుగనున్నాయి.

ఆ స్థానానికి తమ తమ అభ్యర్థులను గెలిపించుకోనేందుకు ఒక వైపున బ్రహ్మానందరెడ్డి, శ్రీ తిమ్మారెడ్డి వర్గం మరో వైపున శ్రీ సంజీవరెడ్డి, శ్రీ సంజీవయ్య, శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి వర్గం, తీవ్ర ప్రయత్నాలు చేసుకుంటూ, ప్రచారం సాగిస్తున్న విషయం పాఠకులకు విదితమే.

పార్లమెంటుసభ్యులు శ్రీ రాజగోపాలరావు నేటికన్నడ ఒక పత్రికా ప్రకటనను విడుదల చేస్తూ, ముఖ్యమంత్రి ప్రచార పోరణిని తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి అభ్యర్థిని బలపరుస్తున్నామని తెల్పే ప్రకటనపై సంతకాలు చేయవలసిందిగా, తమపై 'తీవ్రమైన ఒత్తిడి' తేబడుతున్నట్లు శ్రీకాకుళం జిల్లాకు చెందిన పలువురు పి. సి. సి. సభ్యులు టెలిఫోను లో తనకు చెప్పారని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా తన అనుమతి లేకుండానే ముఖ్యమంత్రి తన పేరు ఉపయోగించుకుంటున్నారని శ్రీ రాజగోపాలరావు ఆరోపించారు.

ముఖ్యమంత్రి తన అధికార పదవులను ఉపయోగించి తెస్తున్న 'తీవ్ర మయిన 'ఒత్తిడి' విషయంలో 'పూర్తి దర్యాప్తు' జరపవలసిందిగా ఎ.ఐ.సి.సి.ని కోరుతున్నానని ఆయన చెప్పారు.

## సూర్యనారాయణమూర్తి ప్రకటన

పురో కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు శ్రీ మిన్నుపూర్యనారాయణమూర్తి నేటికన్నడ ఒక పత్రికా ప్రకటనచేస్తూ, ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికలలో ముఖ్యమంత్రి అభ్యర్థిని బలపర్చుతామంటూ చేసిన ప్రకటనపై తానుకూడా సంతకంచేసినట్లు కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలనుచూచి దిగ్భ్రాంతి చెందానని తెలియజేశారు.

"నేనుగాని నా మిత్రులుగాని ఎవరూ అలాంటి పత్రంపై సంతకాలు చేయలేదు. ముఖ్య మంత్రి అభ్యర్థిని బలపర్చాలని మేము అనుకోనూలేదు." అని ఆయన తెలియజేశారు.

పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు రాజగోపాలరావు, శ్రీ సూర్యనారాయణమూర్తి ఇద్దరూ పి. సి. సి. సభ్యులే.

## పంజాబ్‌లో 940 దొంగ వ్యాపారుల నిర్బంధం

చండీగఢ్, ఆగస్టు 4

దొంగవ్యాపారులు, దొంగ నిల్వదారులు, పన్నులు కట్టేదారులు, అధిక లాభార్జన పనులపై రాష్ట్ర వ్యాప్తంగా పంజాబ్‌లో పోలీసులు జరిపిన దాడిలో ఇప్పటికి 940 మందిని అరెస్టు చేశారు.

ఈ సందర్భంలో 755 కేసులను నమోదు చేయటం జరిగిందని ఇక్కడ చేరిన అధికార సమాచారంద్వారా తెలుస్తున్నది.

జూలై 15 వ తేదీనుండి ప్రారంభించిన ఈ దాడిలో 3 లక్షల 20 వేల రూపాయిల విలువచేసే 7 వేల గ్రాముల బంగారము, 4 లక్షల గ్రాముల వెండి పోలీసులు స్వాధీనపరుచుకున్నారు.

అనుమతి పొందని 2 లక్షల లిట్టర్ల కిరసనాయులు, 900 డబ్బాల కట్టే నెయ్యికూడా పోలీసులకు పట్టుబడింది. పదివేల క్వింటాలుల ఇనుము, ఉక్కు; 8 వందల జి. సి. షీట్లు;20 టన్నుల యితర షీట్లు; 13 వందల పైప్లు, ట్యూబులు కూడా పోలీసులకు పట్టుబడ్డాయి.

## శ్రీకాకుళం జిల్లాలో ముఖ్యమంత్రికి అండగా 15 మంది పి.సి.సి. సభ్యులు

విశాఖపట్నం, ఆగస్టు 4

ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘంలో ముఖ్యమంత్రి వర్గం అభ్యర్థిని బలపరచగల మంచూఒక ప్రకటనపై శ్రీకాకుళం జిల్లాలోని 18 మంది పి. సి. సి. సభ్యులలో 15 మంది సంతకాలుచేశారు.

ముఖ్యమంత్రి అభ్యర్థిని బలపరచగలమని సంతకాలు చేసిన వారిలో ఎ. సి. సి. సి. కార్యదర్శి ఎల్, లక్ష్మణదాస్ కూడా వున్నారు.

ఇదే విధంగా నిన్న విశాఖపట్నం జిల్లాలో 21 మంది పి. సి. సి. సభ్యులలో 14 మంది తాము ముఖ్యమంత్రి పక్షాన్ని బలపరుస్తున్నట్లు తెల్పుతూ ఒక ప్రకటనపై సంతకాలు చేశారు.

శ్రీకాకుళం జిల్లాలో పర్యటన ముగించుకొని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ తిమ్మారెడ్డి నేటి సాయంత్రం విశాఖపట్నం తిరిగి వచ్చారు.

# సోవియట్ రష్యాలో చీకూ చింతా లేని జీవితం గడిపే ప్రజలు

### విజయవాడలో ఇస్క్రాస్ సన్మానసభలో శ్రీ బెనర్జీ ప్రసంగం

విజయవాడ, ఆగస్టు, 4

సోవియట్ యూనియన్‌లో ప్రజలందరి జీవితానికి భద్రత గ్యారంటీకలదని, పుస్తకాలతో పాటు స్త్రీలు కూడా అన్నిరంగములలోను సమానంగా అభివృద్ధి చెందారని శ్రీ పి. జి. బెనర్జీ చెప్పారు.

భారత-సోవియట్ సాంస్కృతిక సంఘం ప్రతినిధి వర్గంలో సభ్యులుగా రష్యా దేశంలో మూడు వారాలపాటు పర్యటన జరిపి తిరిగి వచ్చిన సందర్భంలో భారత - సోవియట్ సాంస్కృతిక సంఘం ఆంధ్రశాఖ ఆధ్వర్యాన శ్రీ పి. జి. బెనర్జీని సన్మానించుటకు నేటి సాయంత్రం ఇక్కడ ఫిలిం చేంబర్‌లో సన్మాన సభ జరిగింది. ఈ సందర్భంలో చేసేటి విందు ఏర్పాటు చేయబడింది.

శ్రీ పి. జి. బెనర్జీ తనను సన్మానించుటకు ఏర్పాటు చేసిన ఈ సభలో మాట్లాడుతూ, సోవియట్ యూనియన్‌లో తాము యువకుల నుంచి, వృద్ధులవరకుఅన్నిరకాల వ్యక్తులను స్వేచ్ఛగా కలుసుకొన్నామని, వారి జీవనపరిస్థితులనుగూర్చి వివరించి వివరాలు తెలుసుకున్నామని,సోవియట్ దేశంపట్లనియోగిప్రపంచానికి గలదురూహలు అసత్యాలని తాముతెలుసుకున్నామని, సోవియట్ దేశ ప్రజల ఆతిథ్యం తమ నెంతో ముగ్ధులను చేసిందని, భారత ప్రజలపట్ల సోవియట్ దేశ ప్రజలకు అపారమైన ప్రేమానురాగాలు కలవని చెప్పారు.

భారతదేశంనుంచి మహాదేశానికి ఒక శ్రీమతి ఇందిరాగాంధి ప్రధాని కావటంపట్ల సోవియట్ దేశప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారని తెలిపారు.

ఈ సన్మానసభకు శ్రీ పొన్నం వీరరాఘవయ్య అధ్యక్షత వహించారు. భారత - సోవియట్ సాంస్కృతిక సంఘం ఆంధ్ర శాఖ కార్యదర్శి శ్రీ కె. రామకోటేశ్వరరావు స్వాగతం చెప్పారు. దీనికి ముందు శ్రీ పి. సుబ్బారావు దేశభక్తిగీతాలను పాడారు. శ్రీ పి. రాధాకృష్ణమూర్తి స్వాగత పత్రంలోని ప్రశంసా పద్యాలను చదివారు.

ఈ సందర్భంలో శ్రీయుతులు కాట్రగడ్డ రాజగోపాలరావు, కె. వి. ఎస్. రెడ్డి మొదలగువారు ప్రసంగించారు.

శ్రీ పి. జి. బెనర్జీ సోవియట్ యూనియన్‌లో అక్టోబర్ విప్లవానంతరం వివిధ రంగాలలో జరిగిన బ్రహ్మాండమైన అభివృద్ధిని, అక్కడి ప్రజలలో గల దేశభక్తిని ప్రజలందరికి వివరిస్తున్న సౌకర్యాలను విపులంగా వివరించారు.

శ్రీ కొదాలి అవిశేషయ్య వందన సమర్పణ చేశారు.

## శ్రీ బెనర్జీకి నవయుగ ఫిలింస్ సన్మానం

విజయవాడ, ఆగస్టు 5

భారత-సోవియట్ సాంస్కృతిక సంఘ ప్రతినిధిగా మూడు వారాలపాటు సోవియట్ యూనియన్‌లో పర్యటించి వచ్చిన విజయవాడ వాస్తవ్యులు, సినిమా వ్యాపార ప్రముఖులు అయిన శ్రీ బెనర్జీగారికి నేటి ఉదయం నవయుగ ఫిలింస్‌వారు అలంకార్ టాకీస్‌లో ఘన సన్మానం జరిపారు.

ఈ సన్మానానికి అనేకమంది పుర ప్రముఖులు, సినిమా వ్యాపార ప్రముఖులు, వివిధ నాటక, కళారంగ ప్రముఖులు తదితరులేగాక, ఆంధ్రప్రభ సంపాదకులు శ్రీ నీలంరాజు వెంకట శేషయ్య, విశాలాంధ్ర సంపాదకులు శ్రీ ఏటుకూరి బలరామమూర్తి, భారత సోవియట్ సాంస్కృతిక సంఘ ఆంధ్రశాఖ ప్రముఖులు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు మొదలగువారనేకులు హాజరైనారు.

సభకు శ్రీ నీలంరాజు వెంకటశేషయ్యగారు అధ్యక్షత వహించారు.

శ్రీ బెనర్జీకి, నవయుగ ఫిలింస్ తరపున శ్రీ కె. శ్రీనివాసరావు, అలంకార్‌టాకీస్ తరపున శ్రీ పద్మనాభయ్య, శ్రీఫిలింస్ తరపున శ్రీ చంద్రశేఖరరావు,భక్తపోతన,సు నిర్మించిన భారత్ ఫిలింస్ తరపున శ్రీ భాస్కరరావు, టైగర్ ప్రొడక్షన్సు నిర్మాత శ్రీ ఎస్. కాంతారావు, నవయుగ ఫిలింస్ స్టూడియో తరపున శ్రీశర్మ ప్రభృతులు పూలమాలలను వేశారు.

ఆహూతులకు శ్రీ కాట్రగడ్డ నరసయ్యగారు స్వాగతమిచ్చి, నవయుగ ఫిలింస్ తరపున సన్మానపత్రంకూడా చదివారు.

సన్మానానికి కృతజ్ఞత తెలుపుతూ శ్రీ బెనర్జీ క్లుప్తంగా ప్రసంగించారు. తాను ఏ నోనాటక నృత్య గోష్ఠులకు హాజరయ్యాననీ, మనవలె వారు కేవలం నాయకీ నాయకులను గాక, అన్ని పాత్రలను సమానంగా చూచి గౌరవించడంవల్ల అందరూ ప్రోత్సహింపబడుతున్నారన్నారు. సాధారణ కార్మికుడు కూడా అనుభవాన్ని బట్టి పైకి వచ్చే వీలున్నందున, అలాంటి పరిస్థితి లంతగా లేని మనం దాన్ని గొప్పగా చెప్పుకొనక తప్పదన్నారు. అమెరికా సామ్రాజ్యవాద స్వభావాన్ని ద్వేషించినా, అమెరికా పౌరులను మాత్రం వారుద్వేషించరన్నారు. దేశంకోసం కృషి చేయాలన్న ఆసక్తిని వారు ఎంతగానో పెంపొందిస్తారన్నారు.

ఆ తర్వాత శ్రీ కె. సరసయ్య గారిచే వందన సమర్పణ, ఆహూతులకు నేటి విందు జరిగింది. ఆ పెంటనే, నేను మిమదల కానున్న భారత్ ఫిలింస్‌వారి 'భక్తపోతన' చిత్రం ప్రదర్శింప బడింది. (ఎ. వి.)

## గ్యానీ గుర్‌ముఖ్ సింగ్ ముసాఫిర్

### పంజాబీ సుబా ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నిక

చండీగఢ్, ఆగస్టు 3

పార్లమెంటు సభ్యులు శ్రీగ్యానీ గురుముఖ్ సింగ్ ముసాఫిర్, నూతన పంజాబ్ సుబా ప్రదేశ్ కాంగ్రెస్‌కు నేడు జరిగిన అధ్యక్షుని ఎన్నికల పోటీలో మాజీ హోంశాఖా మంత్రి శ్రీమోహన్‌లాల్‌పై 19 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. శ్రీ గ్యానీ గుర్‌ముఖ్‌సింగ్ ముసాఫిర్‌కు 58 ఓట్లుకాగా శ్రీ దర్బారాసింగ్ ముఖాతు చెందిన శ్రీమోహన్‌లాల్‌కు 37 ఓట్లు వచ్చాయి.

నూతన పంజాబీ సుబా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలో 93 మంది సభ్యులుగలరు. సభ్యులందరూ నేటి అధ్యక్ష ఎన్నిక పోటీలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ ఈ ఎన్నికను నిర్వహించారు. ఇది రహస్య ఓటింగు పద్ధతిని జరిగింది.

గ్యానీ గుర్‌ముఖ్‌సింగ్ ముసాఫిర్‌ను విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, మాజీపంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రామ్‌కిషన్, అంతకు ముందు పెప్సు రాష్ట్ర ముఖ్యమంత్రిగా వున్న శ్రీ బ్రష్‌ఖాన్, మాజీమంత్రి శ్రీ గ్యానీ జైల్ సింగ్‌లు బలపర్చారు. శ్రీ బ్రష్‌ఖాన్ పి. సి. సి. ఉపాధ్యక్షునిగా, మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ మోహన్ సింగ్ కోశాధికారిగా ఎన్నికయ్యారు.

## భూగర్భ అణ్వస్త్ర ప్రయోగాలు

### ఆపు చేయవలసిందిగా స్వీడన్ విజ్ఞప్తి

జెనీవా, ఆగస్టు 4

ఈ సంవత్సరం ఆఖరులోగా భూగర్భ అణ్వస్త్ర ప్రయోగ పరీక్షలను ఆపుచేయుటకు అంగీకరించవలసిందిగా స్వీడన్ నేడు అమెరికా, సోవియట్ యూనియన్ లకు విజ్ఞప్తి చేసింది.

## రామారావు పంపాట్కార్ హత్యాన్మరణం

(1 వ పేజీ తరువాయి)

ర్ల లోనికుకాణాలన్నీ మూసివేశారు.

శ్రీ రామారావు కమ్యూనిస్టు పార్టీలో ప్రధాన కార్యకలను నిర్వహించటంతో పాటు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శిగానూ, అనేక కార్మిక సంఘాలకు నాయకత్వం వహిస్తూ శ్రామిక ప్రజల పోరాటాలకు చూరగొన్నారు.

గత 18 సంవత్సరాలుగా శ్రీ రామారావు రాజకీయ రంగంలో చురుకుగా పనిచేస్తూ, జహీరాబాద్ ప్రజలలో మంచి పలుకుబడిని సంపాదించుకున్నారు.

శ్రీ రామారావు భౌతిక కాయానికి జరిపిన అంత్యక్రియలకు విషణ్ణ హృదయాలతో,తమప్రియతమనాయకునుఇకతమకు లేకనే విచారంతో కండ్లనీరు నెట్టుకుంటూ వేలాది శ్రామిక ప్రజలు హాజరయ్యారు.

మెదక్‌జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ ఎ. గురవారెడ్డి, సహాయ కార్యదర్శి శ్రీ ముయిసుద్దీన్ జహీరాబాద్‌కు వచ్చిరాష్ట్ర, జిల్లా కమ్యూనిస్టు పార్టీల తరపున శ్రీ సంపాట్కార్ భౌతిక కాయంపై పుష్ప గుచ్ఛాలను వుంచి గాఢసంతాపాన్ని ప్రకటించారు.

సమితి అధ్యక్షులు, కాంగ్రెస్ శాసన సభ్యులు శ్రీ బాగారెడ్డి, ఇంకా పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, పట్టణ ప్రముఖులు ప్రజా సేవకుడు శ్రీ రామారావు మృతికినంతాపం ప్రకటిస్తూ అంత్యక్రియలకు హాజరయ్యారు.

అంత్యక్రియలకు ముందుగా కమ్యూనిస్టునాయకులు శ్రీ శ్రీ గురవారెడ్డి, మొయినుద్దీన్ శాసనసభ్యులు శ్రీ సి. విఠల్‌రెడ్డిప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

శ్రీ రామారావుకు భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

శ్రీ రామారావు మృతివల్ల తీవ్ర విచారాన్ని ప్రకటిస్తూ రాష్ట్ర కార్యకర్తల వర్గం సంతాప సందేశాన్ని పంపింది.

## కార్మిక సంఘాల ఆధ్వర్యాన సంతాప సభ

ప్రముఖ కార్మిక నాయకులు శ్రీ రామారావు మరణంపట్ల గాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ, జహీరాబాద్‌లో మోటారుయూనియన్ రిక్షా డ్రైవర్ల యూనియన్, గుమాస్తా సంఘం హమాలీ యూనియన్‌ల ఆధ్వర్యాన సంయుక్తంగా సంతాప సభ జరిగింది.

సభలో శ్రీయుతులు గురవారెడ్డి, విఠల్ రెడ్డి, మొయినుద్దీన్, బాబూరావు, ప్రభాకర్, లక్ష్మారెడ్డి, మన్యూల్ జోషి, వెంకట్రావు వక్తృతులు ప్రసంగించారు.

సంతాప సభకు, మోటారు వర్కర్సు యూనియన్ ఉపాధ్యక్షులు అధ్యక్షత వహించారు.

సభలో శ్రీ రామారావు మరణంపట్ల సంతాప సూచకంగా రెండు నిమిషాలు నిశ్శబ్దాన్ని పాటించారు. మోటారు వర్కర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ సాతల్‌గోరి ప్రతిపాదించిన సంతాప తీర్మానాన్ని సభ ఆమోదించింది.

## మోటారు వర్కర్సు సమ్మె వాయిదా

యూనియన్ అధ్యక్షులు శ్రీ రామారావు హత్యకుగా మరణించిన కారణంగా ఆగస్టు 5 నుండి ప్రారంభం కావలసివున్న సమ్మెను మోటారు వర్కర్సు వాయిదా వేసుకున్నారు.

బోనసను చెల్లించటానికి, కనీస వేతనాలను, ఓవర్ టైము అలవెన్సును ఇవ్వటానికి నిరాకరించిన పరిణామంగా సమ్మె నడపాలని నిర్ణయించుకున్నారు.

EDUCATIONAL

Account Test (Andhra Pradesh) for: Executive Officers, Subordinate officers, Parts: I, II; P. W. D., Headmasters, Deputy inspectors Test, Zilla parishad account Test, Postal Tuition offered. Prospectus Free. Apply to:—

Account Test Institute, Egmore, MADRAS—8.

తెలుపు ఆయింట్‌మెంట్

బి-టెక్స్

తామర, దురద, కురుపులు, గజ్జి, మొటిమలు, పుండ్లు, చలితో చెయ్యి కాలు పగుళ్లకు, జంతువుల దేహముమీద గాయములకు వాడినచో అవి తప్పక నయమగును

తయారీదారులు: మూలిలాల్ కాస్మెటిక్స్, విజయవాడ

Roc No. 82/66 D/ 30-7-66

## వేలము మరియు టెండరు ప్రకటన

కృష్ణాజిల్లా, కైకలూరుతాలూకా, కోపకొల్లు గ్రామ పంచాయతీలో వేలము బదములు మరియు టెండరు బదములను వాటికి ఎదురుగా సూచించిన తేదీలలో పంచాయతీ కార్యనిర్వాహణాధికారిచే తీసుకొనబడుచుగాన వలయువారు నిర్ణీతమైన రూపాయి చెల్లించి పాల్గొనవచ్చును. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయువేళలలో తెలుసుకొనవచ్చును.

టెండరు వివరములు: తేది, 10.8.66
(సాయంత్రం 4 గంటలవరకు అదే రోజు 4.30 గం. టెండర్లు తెరువబడును.)

| క్రమ సం | | |
|---|---|---|
| 1. | ఈ పంచాయతీకి తలుపు నెంబరు ప్లేట్లు 600 సప్లయి చేయుట. | రు. 30/- |
| 2. | ఈ పంచాయతీకి వివిధ రకములైన సమాచారములు తెలుపు బోర్డులు పెయింటింగ్‌తోసహా ఆఫీసుకు చేర్పుట మరియు పర్నిచర్‌కు నెంబర్లు వేయుట. | రు. 25/- |
| | వేలము అయిటము ప్రారంభము: 11.8.66 మధ్యాహ్నం 1 గం॥ నుండి | |
| 3. | ఈ పంచాయతీలో కరెంటు రాబడినందున లోగడవున్న కిరసన్ దీపములు మరియు సిమెంటు స్థంభములు వగయిరా లైటింగ్ సామానులు వేలము వేయబడును. | రు. 25/- |

(సం.) పి. వెంకటేశ్వరరావు,
కార్యనిర్వహణాధికారి.
గ్రామ పంచాయతీ కార్యాలయము - కోపకొల్లు, 3.8.66




విశాలాంధ్ర విశ్వాస సమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-1. ప్రధాన సంపాదకులు ఏటుకూరు బలరామమూర్తి